ఆరోగ్య మందిరము

పర్కాసు మైదానము-గవర్నరుపేట, బెజవాడ

బిళ్ళట రోగులు నివసించుటకు చక్కని వసతి గలదు శ్రీ విషగ్రస్త డాక్టరు ఆచంట లక్ష్మీ పతిగారు మద్రాసునుండి వచ్చి ఈ నెల 26 వ తేదీ మొదలు 30 వ తేదీవరకు బెజవాడలో నుండి రోగులను పరీక్షించి వలసిన ఇచ్చెదరు

మేనేజరు,
ఆరోగ్య మందిరము
గవర్నరుపేట బెజవాడ 18 9-48

ఆంధ్రపత్రిక

౫౧౭౦

The Andhra Patrika, Madras. } Regd No M 1118 Vol 35 No 174 SATURDAY 25th SEPTEMBER 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

చెరకు పిండు మెషీనరి

కొరకు మమ్ము సంప్రదింపుడు
రామ్ నారాయణ్ బెనర్జీ అండ్ సన్
సోల్ ప్రొప్రయిటరు
మదన్ మోహన్ బెనర్జీ పుత్రులు
సదానందబెనర్జీ అండ్ బ్రదర్స్
13 మధుసూదన్ పాల్‌చౌదరీ లేన్ హౌరా
చెరకు గడలు పిండు మెషినరీ
వాటిభాగములు తయారుచేయు పేరొందిన
ప్రథమ సంస్థ
బయటి ఆర్డర్లు త్వరితగతిని శ్రద్ధగాను
గమనింపబడును

'నిస్సహాయుడైవున్న నాకు భారతప్రభుత్వం స్వేచ్ఛ ప్రసాదించినది'

ఏ అవాంతర పరిస్థితి ఏర్పడినా ఎదుర్కొనుటకు బ్రిటన్ సన్నద్ధత

కామన్సులో రక్షణమంత్రి అలెగ్జాండర్ ప్రకటన

లండన్, సెప్టెంబరు 24 ఎటువంటి అవాంతర పరిస్థితినైనా ఎదుర్కొనుటకు బ్రిటన్‌ను ఏవిధముగా సంసిద్ధపరచుచున్నదీ, రక్షణమంత్రి ఎ వి అలెగ్జాండర్, నేడు కామన్సుసభలో వెల్లడించెను

భూతల, నౌకా, విమానబలగములను యితోధికము చేయుటకు నిర్విరామ కృషి జరుగుచున్నదని సైన్యములోని లోటుపాట్లను తొలగించి, ఆమూలాగ్రము సంస్కరించి, సమాయత్త పరచడమైనదని, దురదృష్టవశాత్తు యెటువంటి అవాంతర పరిస్థితి సెరుగుకొనవలసి వచ్చినప్పటికి, సైన్యము సంతృప్తికరముగా తనపనిని నెరవేర్చగలదనీ, రక్షణమంత్రి అలెగ్జాండర్ తెలియజేసెను

వివిధ సైనికశాఖలలో బలగమును పెంపొందించుటకు యే యే చర్యలు తీసుకొనుచున్నదీ రక్షణమంత్రి వివరించెను

వచ్చే కొలదినెలలలో, స్త్రీ పురుషులతో సహా, లక్షకు తక్కువగాకుండా ప్రాంతీయ సహాయ సైన్యమును నిర్మించుట

సహాయ సైమానికదళములోకి స్వచ్ఛంద సైమానిక దళములోకి 60 వేలమందిని సమీకరించుట

రాయల్ నౌకాదళములోని వలంటీర్ రిజర్వుకు 7,500 రాకా పెంచుట"

రాయల్ నౌకాదళము రిజర్వును 81 వేలనుండి 125000 వరకు పెంచుటకు బ్రిటన్ ప్లానుచేయుచున్నదనిన్ అడ్మిరల్ సర్ ఫిలిప్ వ్రిత్ కావిలేఖరులతో అనెను

"మందుగుండు సామగ్రి సాయుధ కవచ శకటముల ఉత్పత్తి అధికంచేయబడుచున్నది 1949 జనవరి 1 వ తేదీకల్లా సాయుధసేనల సంఖ్య 8 లక్షల 25 వేలు దాటగలదు ఇప్పటి సంఖ్య 7 లక్షల 90 వేలు కామన్వెల్త్ రక్షణసమస్య యావత్తు, త్వరలో జరుగనున్న కామన్వెల్త్ అధినివేశ ప్రధానుల సమావేశంలో చర్చింపగలదు అని అలెగ్జాండర్ తెలిపెను

గౌరవప్రదమైన పరిష్కారానికి అడ్డు పడ్డది లాయిక్ అలీ ప్రభుత్వమేనని నైజాం ప్రకటన

రజ్వీముర దౌర్జన్యచర్యల ఖండన

హైదరాబాదు, సెప్టెంబరు 23 నిజాంనవాబు నేటిరాత్రి హైదరాబాదు రేడియోనుండి ప్రసంగించుచు, లాయకాలి మంత్రివర్గం పంపిన హైదరాబాదు ప్రతినిధివర్గములన్నిటిని తాను రద్దు చేస్తున్నానని ప్రకటించెను

"ప్రపంచంలోని ముస్లిములు తప్పుడు ప్రచారాన్ని విని మోసపోవద్దని హెచ్చరించుచున్నాను" అనికూడ నిజాంనవాబుఅన్నాడు

ఈ రేడియో ప్రసంగం నిజాం చేసినవాటిలో రెండవది 'ఇస్లామ్‌దేశ నాయకులను స్నేహితులను" ఉద్దేశించి చెప్పిన ఈ ప్రసంగంలో 'హైదరాబాదు పరిస్థితుల యాథార్థ్యమును" నిజాం నవాబు ప్రపంచమునకు వెల్లడించెను 8 వెంపాటు రజాకార్లు లాయకాలి మంత్రివర్గం సంస్థానంలో నెరపిన దీతత్సపరిపాలనను నిరసించుచు ఈ ప్రభుత్వం తనపై రుద్దబడినదనీ తన్ను పూర్తిగా నిస్సహాయం చేసివేసినదనీ నవాబు స్పష్టపరిచెను

నాయకులారా, ఇస్లాం రాజ్యాలలోని మిత్రులారా! హైద్రాబాదు ప్రతినిధులనే పేరుతో లాయిక్ అలీ ప్రభుత్వము పంపిన అనేక ప్రతినిధివర్గములు, భారతదేశము ఏకో అకృత్యములు చేసినదని ఆరోపించుచు విషప్రచారము చేయుచున్నారు అసాఫ్‌జాయీ రాజవంశ సంప్రదాయములకు, సంస్థాన ఉత్తమ శ్రేయస్సును అనుసరించి హైద్రాబాదు భవిష్యత్తును దిద్దుకొనుటకు భారత ప్రభుత్వచర్య శాంతి స్వేచ్ఛను పునరార్జించిపెట్టినదని చెప్పుచున్నాను సంస్థాన నిజపరిస్థితిని ప్రపంచమునకు నా ఈ ప్రసంగము మూలముగా స్పష్టపరచుచున్నాను

మన ఉత్తమ సంప్రదాయములకు భిన్నముగ సైనికధోరణిన ఏర్పడిన సంస్థకు చెందిన ఒక చిన్నముఠా గత నవంబరు మాసమున నా ప్రధాని చతారీ నవాబుగారి ఇంటిని, నా రాజ్యాంగ సలహాదారు సర్ వాల్టర్ మాంక్టనను చుట్టుముట్టినది చతారీ నవాబుగారి బుద్ధి కుశలతయందు నాకు సంపూర్ణ విశ్వాసముగలదు ఈ ముఠా ఆనాడు పాగించిన ముట్టడి ఫలితముగ చతారీ నవాబుగారు, విశ్వాసపాత్రులైన నా ఇతరమంత్రులు విధిలేక రాజీనామా ఇవ్వవలసి వచ్చినది లాయిక్ అలీ మంత్రివర్గమును నాపై బీరే బలవంతముగ అంటగట్టిరి

సంస్థాన భవిష్యత్తు ఎటుల పరిణమించినను కాశీంరజ్వీ అధ్యర్యమున ఏర్పడిన ఈ ముఠా నష్టపడునదేమీలేదు, పైగా వీరు ప్రజలకు ఏనాడూ సేవచేసిన పాపాన పోలేదు. ఈ దౌర్జన్యయూకహిట్లర్ ధోరణిన ప్రవర్తించి సంస్థాన ఆధిపత్యమును చేజిట్టినది ముస్లిములనీ ముస్లిమేతరులనీ శాంతిస్థితులేక తమ ఆజ్ఞలకు లొంగని ప్రజలందరిని భీతావహులనుచేసి బాధలపెట్టినది పెద్దపెట్టున గృహదహనములు, లూటీలు ముఖ్యముగ హిందువులపై సాగించినది, నన్ను సంపూర్తిగా నిస్సహాయుడుగా చేసినది భారత ప్రభుత్వముతో గౌరవప్రదమైన పరిష్కారమును చేసుకొనుటకు నేను ఆతృత చెందితిని, ఇందుకు భారతదేశము కూడా సుముఖముగనే వుండెను ఐతే, చిన్నముఠా ముస్లిములకు మాత్రమే పౌరహక్కులు కలిగివుండెడి ఇస్లాం రాజ్యమును హైద్రాబాదులో స్థాపించుటకు కలలుకని, ఎప్పటికప్పుడు భారతప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను నేను నిరాకరించినట్లు చేసినది

హైద్రాబాదు సంస్థానము భారతదేశముతో విడివడి వుండజాలదన్నవిషయము నాకు తెలుసును సంస్థానమున నూటికి 86 వంతులుగవున్న హిందువులను, 13 వంతులుగవున్న ముస్లిములను సమానపు పూర్వకు లెవరూ ఎన్నడూ విచక్షణాభావముతో చూచివుండలేదు రాజకీయముగ, మత సంబంధముగ హిందూ ముస్లింవర్గముల యిధ్య సంబంధములు

(4-వ పేజి చూడుడు)

పారిశ్రామిక లాభాలలో కార్మికులకు భాగవిధానం

మొత్తం ఆరు పరిశ్రమలలో ఐదేళ్లపాటు పరీక్షించి చూడవలెనని సలహాసంఘ నివేదిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23 పారిశ్రామికులు తమకు వచ్చే లాభములలో ఎంత భాగమును కార్మికులకు పంచి ఇవ్వవలెను? లాభములలో కార్మికులకు భాగస్వామ్యము ఇచ్చేపద్ధతిని ఏయే పరిశ్రమలలో ప్రవేశపెట్టవలెను? అను విషయములను పరిశీలించగలందులకై భారతప్రభుత్వం లోగడ ఒక కమిటీని నియమించినది పారిశ్రామిక, సల్లయి, శాఖాకార్యదర్శి ఎస్ ఏ. వెంకట్రామన్‌గారి అధ్యక్షతన, ఈ కమిటీ మే 29 వ తేదీనుంచి ఆగస్టు 1 వ తేదీ వరకు సమావేశములు జరిపి, తమ సమాలోచనా ఫలితములను నేడొక నివేదిక రూపంలో వెలువరించినది "కేంద్ర పారిశ్రామిక సలహా సంఘం" నిర్మాణమైన తరువాత, ఈ నివేదిక కూడా పరిశీలననిమిత్తం సమర్పింపబడును (కేంద్ర సలహా సంఘం అన్న పేరుతో ఒక పారిశ్రామిక సలహా సంఘమును నియమించవలెనని గత డిసెంబర్‌లో పారిశ్రామిక సమావేశమున తీర్మానించబడెను, ఈ తీర్మానం ఇంకా అమలు జరుగలేదు)

లాభములలో కార్మికులకు పాలు పంచి ఇచ్చేపద్ధతిని మొట్టమొదట ఈ క్రింద చెప్పిన ఆరు పరిశ్రమలలోనూ ప్రవేశపెట్టగలెనని కమిటీవారు సిఫార్సు చేసిరి - వస్త్ర పరిశ్రమ, జనపనార పరిశ్రమ, ఉక్కు, సిమెంటు, కాగితము, సిగరెట్లు. వస్త్రపరిశ్రమ విషయంలో లాభములను మదింపు చేయునప్పుడు, అహమ్మదాబాదు, బొంబాయి, షోలాపూరులలోని మిల్లులను దేనికది విడిగానాక అన్నిటి మీద వచ్చిన లాభములను మొత్తంగా కూడి సగటు నిర్ణయించవలెను ఆ సగటు మొత్తమును ఆధారంగా చేసుకొని కార్మికులకు పంచి ఇవ్వవలసిన డబ్బు ఎంతో తరువాత లెక్క కట్టవలయును, అంతేగాని ఏ మిల్లు కామిల్లు విడి విడిగా లాభములను మదింపు చేసుకొని పాలు పంచకూడదు పారిశ్రామికులూ కార్మికులూ లాభములలో భాగములు పంచుకొనే పద్ధతిని పైచెప్పిన ఆరు పరిశ్రమలలోనూ, అయిదేళ్లపాటు అమలు జరిపి చూడవలెననీ ఈ ప్రయోగం ఘనప్రదంగా పరిణమిస్తే, దానిని తర్వాత ఇతర రంగములకు విస్తరింపజేసుకోవచ్చుననీ, కమిటీ సిఫార్సు చేసినది. పరిశ్రమల మీద వచ్చే లాభములలో కార్మికులకు పంచి ఇచ్చేవాటా, ఉత్పత్తికి అనుగుణంగా ఉండవలెనని, ప్రభుత్వం అభిప్రాయ పడుచున్నది, కాని ఉత్పత్తి సర్వత్ర కార్మికుల కృషి మీదనే ఆధార

(4-వ పేజి చూడుడు)

సమితిలో హైద్రాబాదు ఫిర్యాదు ఉపసంహారం

కార్యదర్శికి నైజాం వర్తమానం

పారిస్ సెప్టెంబరు 23 నిజాం నవాబు తన ఫిర్యాదును ఉపసంహరించుకుంటూ పరాసరి ఐక్యరాజ్యసమితికి టేలిఫోన్‌వార్తను పంపినట్లు నేటిరాత్రి ఇక్కడ ప్రకటింపబడినది నవాబ్ మొయిన్ నవాజ్ జంగ్ నాయకత్వాన పారిస్‌వెళ్లిన ప్రతినిధులకు నాకుగాని నా సంస్థానమునకుగాని ప్రాతినిధ్యం వహించగల హక్కులేదని నవాబుతెలియజేసెను

నిన్నటి తేది పేని ఉన్న నిజాం నవాబు టేలిఫోన్ సమితి కార్యదర్శి ట్రిగ్వీలీకి వ్రాయబడినది

ఫిర్యాదునుభద్రతామండలినుండి ఉపసంహరించుకోవలసినదని తనకు హైదరాబాదు నుండి ఎట్టి కబురూ రాలేదని హైదరాబాదు ప్రతినిధి జహీర్ అహమ్మద్‌నిన్న మండలివారి ముందు చెప్పినట్లు నేను వార్తాపత్రికలలో చదివి ఆశ్చర్యపోయాను

ఫిర్యాదును ఉపసంహరించమని నేను సెప్టెంబరు 18వ తేదీన నవాబు మొయిన్ నవాజ్ జంగ్‌కు ఒక ఆదేశమును పంపించితిని

ఈ ఆజ్ఞాపనను అతనికి తిరిగి అందజేయవలసినదిగా నేను ఢిల్లీలోని నా ఏజెంటు జనరల్‌కు ఆదేశించాను కూడా

ఈ విషయంలో, సందేహాలన్నిటినీ తొలగిస్తూ నేను తుదితరం మీకువ్రాయుచున్నాను నా ప్రభుత్వం భద్రతామండలికి ఇది వరలోచేసిన ఫిర్యాదును నేను ఉపసంహరించుచున్నాను మీకు చెప్పవలసిన మరొక విషయమేమంటే ఎవరి ఉత్తర్వుల మీద మండలికి ఫిర్యాదుచేయబడినదో ఆ మంత్రివర్గం సెప్టెంబరు 17 వ తేదీన రాజీనామా నిచ్చినది నేను స్వయంగా నా సంస్థాన పరిపాలనాధారమునువహించితిని

రాజీనామా నిచ్చిన మంత్రివర్గం పంపించిన ప్రతినిధివర్గానికి నాకుగాని నాసంస్థానమునకుగాని ప్రాతినిధ్యంవహించే హక్కు ఇకమీదట ఉండబోదని తెలియజేయుచున్నాను"

అని నిజాం నవాబు ట్రిగ్వీలీకి పంపిన టేలిఫోన్‌వార్తలో వివరించెను

కేంద్రమంత్రివర్గశాఖలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23 శ్రీ గోపాలస్వామి అయ్యంగారు రైల్వే రవాణా శాఖామంత్రిగా నియమింపబడి యున్నందున యింతవరకు ఆయన ఆక్రమించియున్న ప్రత్యేక పదవిని భారతప్రభుత్వం రద్దు చేసినది గోపాలస్వామి అయ్యంగారు తమ కొత్త పదవిని రేపు స్వీకరింతురు గోపాలస్వామి అయ్యంగారు ప్రత్యేకంగా యింతవరకూ చూస్తూవచ్చిన కాందిశీకుల వ్యవహారములను యికనుంచీ పునరుద్ధరణ శాఖకు అప్పగించబడవచ్చును

ఉద్యోగులకు ప్రభుత్వ భీమా సంస్థ

గవర్నరు జనరలు ప్రారంభింతురు

చెన్నపట్నం, సెప్టెంబర్ 24 ఉద్యోగులకు ప్రభుత్వ భీమాసంస్థ ప్రథమ సమావేశపు ప్రారంభోత్సవమును గవర్నరు జనరలు శ్రీ సి రాజగోపాలాచారిగారు అక్టోబరు 8 వ తేదీ ఉదయం 10 గంటలకు జరిపెదరు మదరాసు కార్మిక కమిషనరు శ్రీ పి జి గెడ్డిగారు మదరాసు ప్రభుత్వ ప్రతినిధిగా యీ సభకు హాజరయ్యెదరు

స్టాలిన్ అధ్యక్షతక్రింద తూర్పుఐరోపా రాజ్యాధినేతల రహస్య సమావేశం

లండన్, సెప్టెంబరు 23 సోవియటు రష్యా ప్రాబల్యంలో పడి తరుపక్రహ రాజ్యములుగా మారిన, తూర్పు ఆయిరోపా రాజ్యముల అధిపతులు, ప్రస్తుతం క్రిమియా ద్వీపకల్పంలో, జనరలిస్మో జోసెఫ్ స్టాలిన్ అధ్యక్షత క్రింద రహస్య సమావేశము జరుపుచున్నట్లు బ్రిటిష్ విదేశాంగ కార్యాలయమునకు వార్తలు వచ్చుచున్నవని, బ్రిటిషు ప్రభుత్వోద్యోగి ఒకరు నేడు వెల్లడించెను

నిన్నటిదినం వాషింగ్టన్ రాజకీయ వర్గములలో విచారించగా, రష్యన్ ఉపగ్రహ రాజ్యముల నాయకుల రహస్య సమావేశం యిదివరకే జరిగి ఉండవచ్చునని లేదా యిప్పుడు జరుగుచుండవచ్చునని తాము విశ్వసించుచున్నట్లు వారు తెలిపిరి

పారిసు విశ్వరాజ్యసమితి సర్వపథ్య సమావేశమునకు అగ్ర రాజ్య చతుష్టయ విదేశాంగమంత్రులలో బ్రిటిషు, అమెరికన్ ఫ్రెంచి విదేశాంగమంత్రులు హాజరైనారని, హాజరుకానిది ఒక్క సోవియట్ విదేశాంగమంత్రి మాలటావ్ అనివీరు అనిరి

తూర్పు ఐరోపారాజ్యాధిపతుల రహస్య సమావేశమునకు సంబంధించిన వార్తలు నూటికి నూరుపాళ్లు నిజము కాకపోయినప్పటికి, యీ రహస్య సమావేశములో, రుమేనియా, చకస్లవేకియా, బల్గేరియా ప్రతినిధులు పాల్గొనుచున్నట్లు, పుట్టి నూచనలు కన్పించుచున్నవని బ్రిటిషు ప్రభుత్వోద్యోగి అనెను

రుమేనియా విదేశాంగమంత్రి అన్నా పాకర్, బల్గేరియా ప్రధాని జార్జి డిమిట్రావ్ చకస్లవేకియా అధ్యక్షుడు క్లెమెంటు గోట్వాల్డు గారలు ప్రస్తుతం తిమతమ దేశములలో లేరని, వీరు బహుశః క్రిమియాకు వెళ్ళి ఉండవచ్చునని, బ్రిటిషు విదేశాంగశాఖా కార్యాలయమునకు వచ్చిన వార్తలల్లో తెలియుచున్నది మార్షల్ స్టాలిను, యిప్పటికి కొన్ని రోజులుగా విశ్రాంతి తీసుకొనుచూ క్రిమియాలో ఉంటున్నట్లు, యీ కారణం వల్లనే, పశ్చిమ మిత్రమండలి దూతలు కడచిన శనివారం బెర్లిను సమస్యపై తమ తుది సంప్రదింపులను మాలటావ్‌తోనే జరుపవలసి వచ్చినట్లు తెలియుచున్నది

క్రిమియాలో యీ రహస్య సమావేశం యేర్పాటు చేయుటకు గల కారణమేమో తెలియుట లేదు పోలండు హంగరీలు కూడా యీ రహస్య సమావేశములో పాల్గొనుచున్నదీ లేనిదీ కూడా తెలియరాలేదు

లండన్, సెప్టెంబరు 24 చకస్లవేకియాలో అమెరికన్ గూఢచారి దళమునకు చెందిన 38 గురిని చెక్ ప్రభుత్వం అరెస్టు చేసినట్లు గతరాత్రి ప్రాగ్ రేడియో ప్రకటించినది

అమెరికా సహాయంకోసం దక్షిణ కొరియా మొర

వాషింగ్టన్, సెప్టెంబరు 23 కొరియా స్వాతంత్ర్యమును, విశ్వశాంతి పునరుద్ధరించే యత్నములో, అమెరికా సహాయం ఎక్కువగా కావలెనని కోరుచూ, దక్షిణ కొరియా రిపబ్లిక్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, నేడు, అమెరికా విదేశాంగశాఖ అట్టింగ్ కార్యదర్శి లోవట్‌కు విజ్ఞప్తిచేసెను దక్షిణ కొరియా రిపబ్లిక్ ప్రత్యేకప్రతినిధి డా! ప్యంగ్, ప్యారిస్ సమితి సర్వపథ్యసమావేశమునకు వెడుతూ, అమెరికా వచ్చెను వచ్చిన కొలది గంటలలోనే, లోవాట్‌ను కలుసుకొని సంభాషించెను

పాలస్తీనాలో అంతర్జాతీయ రక్షణ దళాల స్థావర ఆవశ్యకత

సమితికి సారధ్య సంఘ నివేదిక

పారిస్, సెప్టెంబర్ 23 పాలస్తీనాపై కౌంట్ బెర్నాడోట్ చేసిన నివేదికనూ, పాలస్తీనాలో అంతర్జాతీయ రక్షక దళమును స్థాపించే విషయమునూ, సమితి ఉద్యోగులలో మరణించిన, గాయపడిన వారికి పరిహారముల నిచ్చు అంశమునూ విశ్వరాజ్య సమితి చర్చించవలెనని సమితిసారథ్య సంఘం నేటి రాత్రి ఏకగ్రీవంగా నిరయించినది ఈ అంశములను తన చర్చనీయాంశముల పట్టికలో చేర్చవలెనని ఈ సంఘం సమితికి ప్రతిపాదించనున్నది

పాలస్తీనాలో సాయుధ రక్షణ దళాన్ని ఏర్పరిచే విషయమై సమితి చర్చించవలెనని సారథ్య సంఘం నిర్ణయించిన 20 నిమిషాలకు రష్యా ప్రతినిధి తన ప్రభుత్వం ఆనిరయాన్ని ప్రతిఘటిస్తుందని తెలియ జేయుగా అర్జెంటీనా ప్రతినిధి ఆక్షేపణతో సమావేశము పాలస్తీనా సమస్యను చర్చించుటకు ఒక ఎడ్‌హాక్ కమిటీని నియమించవలెనన్న ప్రతిపాదనను బ్రిటిష్ ప్రతినిధి ఉపసంహరించుకున్నాడు గాని, సమితి రాజకీయ సంఘం ఏ ప్రశ్నను చేతే చర్చించినదో ఆ అంశమునే తిరిగి సమితి ఎక్కువ ప్రాధాన్యము నిచ్చి చర్చించవలెననిప్రతిపాదించెను

సారథ్యసంఘం సమితి చర్చించుటకు పట్టికలో 70 అంశములను చేర్చి తన పనిని ముగించినది

గోవా రాజకీయఖైదీలు

పోర్చుగీసు తూర్పు ఆఫ్రికాకు మార్పు

బొంబాయి, సెప్టెంబర్ 23 గోవాలో కల్లోల పరిస్థితులు కారణముగా పోర్చుగీసు ప్రభుత్వము 'బొగాజా,' 'రైస్మగోస్' కోటలలోబంధింపబడివున్న రాజకీయ ఖైదీలనందరినీ, పోర్చుగీసు తూర్పు ఆఫ్రికాలోని 'మొసాంబిక్' అనే తావుకు ద్వీపాంతరము పంపుచున్నారు

కాంగ్రెస్ అధ్యక్షతకు బార్డోలాయి పేరు

కలకత్తా, సెప్టెంబరు 23 అఖిలభారత కాంగ్రెస్ కమిటీలోని అస్సాంరాష్ట్ర ప్రతినిధులు 10 మంది రానున్న కాంగ్రెస్ అధ్యక్షపదవికి అస్సాం ప్రధాని గోపీనాథ్ బార్డోలాయ్‌గారి పేరును కూడ సూచించినట్లు తెలియుచున్నది

అరబ్ కార్యవర్గంతో ట్రాన్స్‌జోర్డాన్ రాజు అబ్దుల్లా బేదాభిప్రాయం

కైరో, సెప్టెంబరు 23

పాలస్తీనా అరబ్ ప్రభుత్వమును ఏర్పరచినట్లు అరబ్ కార్యవర్గం నిన్న రాత్రి డెమాస్కస్‌లో చేసిన ప్రకటన 'చాల వింతగానూ ప్రమాదకరంగానూ' ఉన్నదని ట్రాన్స్ జోర్డన్‌రాజు అబ్దుల్లా విమర్శించినట్లు తెలుస్తున్నది అయితే కైరోలోని అరబ్ లీగువర్గాలవారికి దీనినిగురించి అధికారికత్వా ఏమీ తెలియలేదు

పాలస్తీనా అరబ్‌ప్రభుత్వ నిర్మాణంలో అరబ్‌దేశాలు జోక్యం కలిగించుకోకూడదనీ, విభజన ఇష్టంలేకనే వారు పైశ్యాలతో తరలివచ్చారనీ అబ్దుల్లా హెచ్చరించెనని తెలుస్తున్నది దక్షిణ పాలస్తీనాలోని గాజాలో అహమ్మద్ హిల్మీపాషా ప్రధానిగా ఈ ప్రభుత్వం ఏర్పడినదని డెమాస్కస్ ప్రకటన తెలియజేస్తున్నది

యూదులకు సాయపడిన అరబ్బీ

బాగ్దాద్, సెప్టెంబర్ 23 యూదులకు ఆయుధ సామగ్రిని సప్లయి చేస్తున్నందుకై బాగ్దాదు కోటీశ్వరుడు షాఫిక్ ఆదిసను నేడు బహిరంగంగా బస్రా పట్నంలో ఉరితీయబడెను

జపానుతో వ్యాపార నిర్బంధాల సడలింపు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 జపానునుండి బట్టలు తప్ప తక్కిన ఏ సరకు అయినా జపాన్ లైసెన్సు క్రింద దిగుమతి చేయించుకొనవచ్చునని భారత ప్రభుత్వం నేడొక ప్రకటనచేసెను

రాష్ట్ర ఆహారస్థితి

చెన్నపట్నం, సెప్టెంబరు 24 చెన్నరాజధానికి ఇండియాప్రభుత్వము 85 వేల టన్నుల గోధుమలు సహాయంచేయుటకు ఒప్పుకొనినట్లు అధికారవర్గాల ద్వారా వార్త తెలుస్తున్నది ఈసరుకు దిశంబరులోగా అందగలదట హైదరాబాదు తగాయిదాలూ యిపుడు తీరిపోయినందున అక్కడనుండి పప్పుధాన్యాలు మన రాష్ట్రానికి యిక మీదట ఎక్కువగా వచ్చే అవకాశం కలదును

ధాన్య సేకరణ

సెప్టెంబరు 18 వ తేదీలో అంతమైన వారము 7082 టన్నుల ధాన్య సేకరణ జరిగినది వెనుకటివారంలో 8354 టన్నులు లభించియుండెను తంజావూరు జిల్లాలో ధాన్యసేకరణ 2877 నుండి 1029 టన్నులకు మలబారులో 2490 నుండి 2469 టన్నులకు పశ్చిమగోదావరిలో 2124 నుండి 2109 టన్నులకు గడ్డెను రాష్ట్రం మొత్తంమీద ధాన్యం నిలవ మొత్తం 224401 నుండి 210556 టన్నులకు పడిపోయెను

బొంబాయిలో గుర్రపు పందెములకు స్వస్తి

పూనా, సెప్టెంబర్ 23 1954 సంవత్సరముతో బొంబాయిరాష్ట్రములో గుర్రపు పందెములు బహిష్కరింపబడును

కనుపించుటలేదు

నా కుమారుడు ఆదం పాషా 20 వరసుల వెనుక నెల్లూరు జిల్లా కస్బా లో తప్పిపోయినాడు వయసు 20 సంవత్సరాలు ఎరుపుదాయ ఎత్తు 5 అడుగుల 5 అంగుళాలు మెడమీద ఎడమవైపున పుట్టుమచ్చ ఉన్నది కొద్దిగా మతిచాంచల్యము కలదు గాని అడిగినవారికి తన అడ్రెసు చెప్పగలడు ఆచూకీ తెలియజేసినవారికి పారితోషిక మివ్వబడును

సుబేదార్ యం ఎ సత్తార్, పుంగనూరు చిత్తూరు జిల్లా

శావలెను

త్వరగా అమ్ముడుపోవు మా షేర్లను విక్రయించుటకు ఆంధ్రదేశములో ప్రతి పట్టణమున ప్రతినిధులు కావలెను కొద్ది గ్యారంటీమీద నెలకు రు 35/- జీతము plus రు 15/-లు యివ్వబడును రిటైరయిన ఉద్యోగస్తులు, టీచర్లు, విల్లేజి ఆఫీసర్లు దరఖాస్తు పెట్టుకొనవచ్చును

The Hindustan Caterers Ltd, 201, Lunghi Chetti St., Madras 1

ప్రకటన

బెజవాడ సబార్డినేటు జడ్జి కోర్టులో A 2 O S 78/48

వాది శ్రీ భూదేవి రామారావుగారు ప్రతివాదులు శ్రీ రాజా త్రిరంగ సత్యనారాయణ రామచంద్ర వెంకట నరసింహ భూపాలధీపేరావు బి॥ జి॥ గారు 2 శ్రీ రాజా దామెర రంగారావు బహద్దరు జమీందారుగారు

వాదికి ప్రతివాదులు గార్ల వల్ల ది 30-6-1929 తేదీగల విల్లు ప్రకారం రావలసిన మొత్తముకు యీ సెంబరు నెల దావా దాఖలుచేయగా 1 వ ప్రతివాది గారికి నోటీసు నిమిత్తము ది 18-10-1948 తేదీకి వాయిదా వేసియున్నారు సదరు వాయిదా రోజున కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలయును లేనియెడల ఎక్సుపార్టి ఆర్డరు పొందబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

తుమ్మలపల్లి జగన్నాధంపంతులు, M A B L వాదిగారి వకీలు

బెజవాడ, 22-9-48

చిత్రకోట ఉబ్బసం మందు

దీనిని 18 10 48 పౌర్ణమినాడు ఒక మోతాదు తీసుకుంటే ఉబ్బసం పూర్తిగా నయమగును కాబులు యింగ్లీషులో వ్రాయవలెను

Kr Badri Nath Singh Shubh Chintak Karyalaya Distt Banda U P

CATARACT

Try Degon's EYE CURE (Regd guaranteed Specific for CATARACT and all other eye troubles No risk Thousands cured without operation Safe sure worldwide reputed and tested Success guaranteed Particulars free Price Rs 3 Postage As 12 Please Correspond in English

KAMALA WORKS (A P) Panchpota, Bengal

ఉబ్బస వ్యాధిపీడితులకు

సరోజార్ బాతీ' అను ఉబ్బసం మందు 18-10-48 పూర్ణిమనాడు ఒక మోతాదు తీసుకుంటే ఉబ్బస వ్యాధి పూర్తిగా నయమగును మానసరోవర్ పంప్ సమర్పణవల్ల ఆశ్రమమునకు ప్రసాదింపబడినది కాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను

HIMALYA HERB RESEARCH ASHRAM P O Rishikesh U P

నెరసిన వెంట్రుకల ఔషధము

రంగు పూయ వక్కరలేదు ఆయుర్వేద చికిత్స తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు విచ్చును గుణం కానిచో డబ్బు వాపసు చేయబడును తెలుపు కొంచమై యుండిన రూ 2-8 0 మధ్యరకమై యుండిన రూ 3-8-0, పూర్తిగా యుండిన రూ 5 5 0 గమనించు ఇది పెదరుకు కంటికి మంచి పోషణ నిచ్చు ఔషధము

Dinraksh Aushadhalaya, No 214 P o Rajdhanavar (Hazaribagh

ఉబ్బసము మందు

మందక్కి కొండమూలిక దీనిని 18-10-48 పూర్ణిమనాడు తీసుకుంటే ఉబ్బసము పూర్తిగా నయ మగును కాబులు ఇంగ్లీషులో వ్రాయాలి

Mahatma, Manohar Das Baba P O Chitrakot U P



కాంగ్రెస్ అధ్యక్ష పదవి

డా॥ రాజేంద్రప్రసాద్‌గారే తిరిగి ఉండాలని అధిష్ఠాన వర్గ అభిప్రాయం

న్యూఢిల్లీ, సెప్టెం 23 రాబోయే రోజులు గడ్డుగా నుండునని ఉద్దేశ్యము బట్టి వచ్చే సంవత్సరము కూడా డా॥ రాజేంద్రప్రసాద్ గారే కాంగ్రెస్ అధ్యక్షులుగా నుండుట మంచిదని కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంవారు పండిత నెహ్రూ, సర్దార్ పటేల్ గార్లు సహా అభిప్రాయం కలిగి యున్నట్లు తెలుస్తున్నది

ఇంతో వీడాదికూడ డా॥ రాజేంద్ర ప్రసాద్ గారే అధ్యక్షుడుగా నుండునట్లు ఆయనను సమ్మతింప చేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి కాని ఆయన ఆరోగ్యము తిన్నగా లేనందున ఆభారమును వహించుటకు ఆయన వెనుకాడుచున్నట్లు తెలియుచున్నది.

డా॥ రాజేంద్ర ప్రసాద్ గారే ఒక వేళ తిరిగి అధ్యక్షులుగా నుండుటకు ఒప్పుకొనియెడల, ప్రత్యర్థుల పోటీలేకనే ఎన్నిక జరుగుటకు ప్రయత్నం జరుగును

ఢిల్లీ, న్యూఢిల్లీలలో నిషేధాజ్ఞలు

న్యూఢిల్లీ, సెప్టెం 22 అగ్నిప్రమాదాలు, కత్తులు కటార్లు, ధరించి ఢిల్లీ, న్యూఢిల్లీ, పాదరా పురవీధులలో రేపటి నుండి తిరగరాదని నిషేధించుచు ఢిల్లీ జిల్లా మేజస్ట్రేట్ నేడొక ఆజ్ఞను జారీ చేసెను

పై ప్రదేశములలోనికి వచ్చే కార్లను, వాటిలోని వ్యక్తులను సోదాచేయుటకు హెడ్ కానిస్టేబిళ్లకు, వారి పై అధికారులకు అధికారము నివ్వబడినది

మరొక ఆజ్ఞ ప్రకారం అనుమతి పత్రం లేనిదే ఊరేగింపులు, ప్రదర్శనలు, సభలు, 5 గురు గాని, అంత కెక్కువగాని సమావేశమగుట జరగరాదని నిషేధించబడినది ఈ రెండు ఆజ్ఞలు నెలరోజుల వరకూ అమలులో ఉంటవి

ఆయుధములు పోలీసులకైవశము

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22 ఢిల్లీ పోలీసులు ప్రొఫెడిల్లీలో ఫరాష్‌ఖానాపద్ద ఒక యింటిని సోదాచేయగా ఆ యింటిలో వారికి ఒక పిస్తోలు, ఒక రివాల్వరు, 25 మందుకల తుపాకిగుండ్లు దొరికెను దుశ్శీలురని అనుమానింపబడుచున్న 5 గురిని గూడా పోలీసులు అరెస్టు చేసిరి (ఆ పె)

15 డబుల్ బారల్ తుపాకులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22, ఢిల్లీ పోలీసులు తూర్పు పంజాబు రైల్వే పార్సిల్ డెలివరీ ఆఫీసులో 15 డబుల్ బారల్ తుపాకులు కల ఒక పార్సిలును వశపరచుకొనిరి ఈ పార్సెలు తిమచని యెవ్వరు చెప్పలేదు పార్సిలులో ఆయుధములు, మందుగుండు ఉండవచ్చునని అనుమానించి పోలీసులను రప్పించిరి వారు దానిని విప్పగా దానిలో 15 తుపాకులుండెనని దానిని యెవరు పంపిరో ఎవరికి పంపిరో ఆచూకీ లేదు (ఆ పె)

భారత ప్రభుత్వ కార్మిక కమిషనర్

('ఆంధ్ర పత్రిక' విలేఖరి)

బొంబాయి, సెప్టెంబరు 21 యస్ సి జోషీగారు బొంబాయిలో ప్రముఖ కార్మికనాయకులు, పీరు లోగడ భారత ప్రభుత్వపు లేబర్ కమిషనర్‌గా పని చేయుచున్నారు ప్రభుత్వము, పెట్టుబడిదారులు, కార్మికులమధ్య సామరస్యము పెంపొందించుటకు వీరు ఇప్పుడు ప్రత్యేకాధికారిగా నియమింపబడినారు వీరు ఢిల్లీయందే యుందురు కార్మికమంత్రి జగజీవన్ రామ్‌గారు, జోషీగారిస్థానే జ్వాలేందు ప్రసాద్ గారిని నియమించినట్లు తెలియుచున్నది వీరు బీహారు వకీలు వీరికి కాంగ్రెసు అధ్యక్షులద్ద పలుకుబడి కలదని కూడ తెలియుచున్నది జోషీగారు అప్పటికి కార్మిక మంత్రిగావున్న అంబేద్కరుగారికల్లనియమింపబడిన వారైనా, జగజీవన్ రామ్‌గారు పక్షపాతము లేక్కడి కప్పుడు జోషీగారి సలహా తీసుకొను ఆచారము కలదట లేబరు కమిషనరుగా తాము నిర్వర్తించుకోవలిగిన సేవతో జోషీగారు సంతృప్తులైరి తిరిగి నవంబరులో బొంబాయికి వెళ్లిపోయి అనధికారముగా కార్మిక సేవ జేయ సంకల్పించుచున్నారు

మద్యనిషేధ కార్యక్రమమును వాయిదా వేయదలచలేదు

ఆర్థికస్థితిపై విరామతీర్మానచర్చలో డా॥ రాజన్ ప్రకటన

చెన్నపట్నం, సెప్టెంబరు 24 దేశంలో ఆర్థిక దుస్థితినిగురించి రాజాముత్తయ్య చెట్టిగారి విరామతీర్మానముపై నిన్న సాయంకాలం 4 గంటలకు మద్రాసు శాసన సభలో చర్చ జరిగినప్పుడు, మద్యనిషేధాది కార్యక్రమములను మద్రాసు ప్రభుత్వం వాయిదా వెయ్యనవసరం లేదనీ, భారత ప్రభుత్వ సూచనలకు సలహాలకు మద్రాసు ప్రభుత్వం విరుద్ధముగా ప్రవర్తించుటలేదనీ డా॥ రాజన్‌గారు ప్రకటించి దేశంలో ఆర్థికదుస్థితివల్లనూ, ఆహారపరిస్థితి క్లిష్టముగా నున్నందువల్లనూ మద్యనిషేధ కార్యక్రమం జమీందారీ రద్దు శాసన కార్యక్రమములను వాయిదా వేయవలెనని భారత ప్రభుత్వం ఇచ్చిన సలహాలను మద్రాసు ప్రభుత్వం పాటించవలసినదని సూచించుచూ రాజాముత్తయ్య చెట్టిగారు విరామతీర్మానమును ప్రతిపాదించిరి

1946 సం॥ నుండి నేడున్నంత ఆర్థిక దుస్థితి ఎన్నడు లేదనియూ, సాంఘిక కొట్లాటలు కాందిశీకుల సమస్యలు మనకు లేకపోయినా, ఆహారపదార్థాల కొరతయు తదితర చిక్కులు వచ్చినవనియూ ముత్తయ్య చెట్టిగారు చెప్పిరి దేశవాసులు ధైర్యంతో ప్రవర్తించిరి ఇదివరకు యీ కష్టాలకు విదేశప్రభుత్వాన్ని నిందించేము కాని స్వాతంత్ర్యం వచ్చినాక ఆ బాధ్యత మనపైనే వేసుకోవాలి దేశంలో రాజకీయ సఖ్యత యింకా చేకూరలేదు ఆర్థిక స్థిరత్వం చేకూరలేదు రాష్ట్ర ప్రభుత్వం వారు కేంద్రప్రభుత్వంవారి సబబయిన సలహాలు అంగీకరించకున్నారు ఆహార పదార్థాలు చాలినంతగ లేవు

ధరలు తగ్గించడానికి కంట్రోల్సు ఉద్దేశించబడినవి రిజర్వునిధి క్రమేణ తగ్గిపోతున్నది దాన్ని పేదవారికి తిండి సప్లయి చేయుటకు వినియోగించాలి ఆశేక నిర్మాణ కార్యక్రమాలు నిలిపేశారు తిరిగి ఎన్నకోబడుటకు సాంఘిక సంస్కారాలు చేస్తున్నారు మద్యనిషేధం అమలు జరుపుట విఫలమయ్యి, నష్టపోతున్నారు నెహ్రూగారు తొందరపడవద్దన్నా, విన్నారు కారు 5 కోట్లు ఋణానికి మంత్రిగారు మార్కెటులో కి పరిగెడుతున్నారు ఒక్క కోటి గూడ రాదు (సుంత్రి-8½% వడ్డీయిస్తే) ఆ విషయం పత్రికలలో పనకపోదు అంత ఎక్కువ యివ్వనీ, నేనే ఋణమంతా జతపెడతాను, కమీషనక్కరలేదు

బెజవాడ గోపాలరెడ్డిగారు మాటవాసి కన్నాను

ముత్తయ్యచెట్టి ఆరీతిగా తప్పించుకోవచ్చు ప్రభుత్వం వారు మద్యనిషేధ కార్యం నెమ్మదిగా కొనసాగించాలి కాని తొందరపడరాదు తగిన ఆహారం, తలదాచుకొనుటకు ఆశ్రయం, తగినంతవస్త్రాలు ప్రభుత్వంవారు యివ్వగలిగియుండాలి వాళ్లు పార్టీవారు అంగీకరించలేదంటారు ఢిల్లీనుండి సహాచేస్తున్నవారు వాళ్లపార్టీ వారు కాదా?

జమీందారీ బిల్లు చట్టంచేస్తాం కాని, నష్టపరిహారం యివ్వలేక నిలిపేస్తామంటే, చట్టం చర్చించుటే అవసరం, వృథా కాలయాపన యగును, శిస్తుతగ్గింపు చట్టమే చాలును చట్టంచేసిన తరువాత మూతం నష్టపరిహారం యిచ్చుట ఆలస్యం చేయరాదు కేంద్రప్రభుత్వంవారు ధనసహాయం చేయకపోతే, రివెన్యూ రిజర్వునిధినుండి యిచ్చేశా పూర్తిగ నష్టపరిహారం ఇవ్వాలి కేంద్రప్రభుత్వంవారు యిచ్చినసలహా మన ప్రభుత్వంవారు తప్పక అనుసరించుట భాగ్యం" అని చెట్టినాడు కుమార రాజాగారు చెప్పిరి

వెంకటగిరి కుమారరాజాగారు, తీర్మానాన్ని బలపరుస్తు ప్రతియేడు రోష్ట్రాదాయంనండి 80 కోట్లు ఆహారపదార్థాలు కొనుటకు వెచ్చించుట దారుణంగా నుందనియు, మద్యనిషేధం హాయిగా వేసి రాబడి తగ్గకుండా చూచుకొనుటే మంచిదనియూ చెప్పిరి డబ్బుకుదిరేవరకు జమీందారీబిల్లు వాయిదా వేయమనీ కేంద్రప్రభుత్వం సలహా చేయగా మన ప్రధాని అంగీకరించలేదట నష్టపరిహారం యివ్వంది జమీందారీలు రద్దుచేయుట న్యాయవిరుద్ధమని బ్రిటను లోని ఉత్కృష్ట న్యాయవాదుల సలహా నాదద్ద వ్రాతిమూలకంగ గలదు కనుక పరిహారం యివ్వకుండా చట్టం నిలిపేయడం మంచిది చట్టంచేసి అమలుజరుపలేకుండే చాల చిక్కులు రాగలవు, అరాచకం జరగగలదనిని ప్రభుత్వంవారు "హిమాలయపు ధైర్యం"తో ప్రవర్తించాలనిని

రజాఖాన్‌గారు ప్రతిపాదనను ప్రతిఘటిస్తూ యిట్లు నడిచిన జమీందారీ బిల్లు వాయిదా వేయమని యిపుడు ప్రతిపాదకులు కోరుటలో ఆహారార్థి మొదలు, అనేక కారణములు తెలియుచున్నారు

ద్రవ్యోల్బణమును తగ్గించుట కెట్టి మార్గములను అనుసరింపవలెనని ప్రభుత్వము ఎంచియున్నదో మనకు తెలియదు కాంగ్రెసు అధిష్ఠానవర్గము యిపుడు జోక్యం కలుగజేసుకొనుచున్నారనే కారణమున శాసనం కావచ్చియున్న బిల్లును వాయిదా వేయుట సమంజసమనిపించదు దేశములో ఆహారస్థితి బాగాలేదనిగాని, మద్యనిషేధము అమలు పరుచుటవల్ల డబ్బు లోటుపడినందుచేతగాని యింకా యే కారణముచేనైనాగాని యీ బిల్లును ఆపియుంచుట బాగాలేదు ప్రధాని ఢిల్లీలో ప్రభుత్వవర్గముతో జరిపిన చర్చ ధోరణిమాత్రము తెలుపుతూ కేంద్రప్రభుత్వంవారు జమీందారులకు పరిహారమిచ్చే విషయంలో సహాయ్యపడజాలరని చెప్పిరిగాని బిల్లును వాయిదా వేయించాలనే ఉద్దేశ్యము వారికి ఉన్నట్లు తెలుపలేదు అందువల్ల బిల్లును వాయిదా వేయవలెనని కోరుట న్యాయంకాదనిని

అబ్దుల్ హమీద్‌ఖాన్‌గారు ద్రవ్యోల్బణము తగ్గించుటకు ప్రభుత్వము యేవిధమైన పద్ధతి అనుసరించియుండలేదు ధరలు మితిమీరిపోయి యున్నవి అందువల్ల విలామణి తగ్గకున్నది ధరలు కొంత పడిపోయినప్పుడే చలామణి కూడా తగ్గును ఇది కాకుండా దేశములో ఆహారస్థితిని బాగుపరుచుటకు సయితము సరియైన ప్రయత్నములు జరుగుటలేదు ఉత్పత్తి ఎక్కువకావంలేదు మనము చాలవరకు ఆహార విషయములో యితర దేశాలమీద ఆధారపడుచున్నాము ప్రజలకు వలయు వస్త్రము సప్లయి చేయుట కూడా కష్టమగుచున్నది మిల్లు వస్త్రముల కొరతను తీర్చుటకు ఫిర్కా అభివృద్ధి కార్యక్రమంలో ఖాదీనైనా ఎక్కువగా తయారు చేసి ప్రజల అవసరమును కొంత తీర్చవచ్చును ప్రభుత్వము ఇట్టి అనేక ప్రజోపయోగ కరమైన కార్యములను నర్వహించకుండా యీ బిల్లువంటి కార్యములకు పూనుకొని కాలహరణము చేయుట మానవలెనని కోరిరి

సలాంగారు ప్రతిపాదనను బలపరుస్తూ జమీందారులకు పరిహారమిచ్చుటకు నిజముగా డబ్బులేకున్నట్లయితే దేశములో నుండే ప్రతికూల పరిస్థితులలో యీ బిల్లును ఎందుకు శాసనముచేయ బూనవలెనని ప్రశ్నించిరి

ప్రతిపక్ష నాయకుడు ఇస్మేల్‌గారు ఆహార క్లిష్టస్థితి ద్రవ్యోల్బణస్థితి మున్నగు పరిస్థితుల్లో చాలా సెలలుగానే యుండెననియు యీ కారణాలవల్ల యిపుడు జమీందారీబిల్లును వాయిదా వేయవలెనని వాదించుటయందు అర్థంలేదనిని

ఆహారశాఖామంత్రి డా॥ రాజన్‌గారు కేంద్రప్రభుత్వ సూచనలను మద్రాసు ప్రభుత్వం పాటించుటలేదను అభిప్రాయం పొరపాటని చెప్పిరి ఇటీవల ఢిల్లీ సమావేశమునకు మద్రాసుప్రభుత్వమును పిలిచినది వారి కార్యక్రమమును తెలిపి రాష్ట్రప్రభుత్వ అభిప్రాయమును తెలుసుకొనుటకు మాత్రమే అట్టి సమావేశం అందరికీ లాభదాయకముగా జరిగినది

ఇప్పుడు ఆహారవిషయంపై విరామతీర్మానమునకు అగత్యములేదని డా॥ రాజన్‌గారు చెప్పిరి తరు సమయమని తోచినప్పుడు మద్రాసుప్రభుత్వం తమ కార్యక్రమమును స్పష్టపరుపగలరు కేంద్రప్రభుత్వం అంతర్జాతీయ పరిస్థితిని విశదపర్చి రాష్ట్రప్రభుత్వమునకు కోరినంత సహాయమిచ్చుట కష్టమని తెలిపిరి అది సామాన్యపరిపాలనలో సహజమే ఆహారపరిస్థితి కూలంకషముగా చర్చించబడినది కాని ప్రస్తుతము ఆహారసమస్య నెట్లు పరిష్కరించవలెనో కార్యక్రమమును రాష్ట్రప్రభుత్వం ఇంకా నిర్ణయించలేదు పరిస్థితిని తెలుపుట భారతప్రభుత్వం విధి దానిని తెలుసుకొన్నపైన రాష్ట్ర కార్యక్రమం నిర్ణయమును ఇప్పుడు దీనిని చర్చించవలసిన అత్యవసర మేమీ కలుగలేదు

మద్యనిషేధంగురించి ఇప్పుడు అమలు పరచవద్దని భారతప్రభుత్వం రాష్ట్రప్రభుత్వమునకు ఉత్తరు వ్రాసినదని భావించుట పొరపాటని చెప్పిరి మద్యనిషేధ కార్యక్రమం చెన్నరాష్ట్రమునకు ప్రత్యేకమని జ్ఞప్తియుంచుకొనవలెనని డా॥ రాజన్‌గారు చెప్పిరి మద్యనిషేధము నమలుపరచుటకే అమ్మకపు పన్నులు విధించబడినవి అమ్మకపు పన్నులు అమలులోవుండి రాష్ట్రప్రభుత్వమునకు ఆదాయము నిచ్చి లోటు భర్తీచేయుచుండగా మద్యనిషేధమును చూపుట న్యాయముకాదు అంగువలన భారతప్రభుత్వం తమ అభిప్రాయమును తెలిపినప్పుడు ఈ రాష్ట్రప్రభుత్వం పై అది నిర్బంధమని ఎవ్వరూ తలచలేరు అమ్మకపు పన్నును తొలగించుగాని మద్యనిషేధమును మద్రాసు ప్రభుత్వం మానదని రాజన్‌గారు చెప్పిరి

జమీందారీ బిల్లుగాని మరొకటిగాని ఇదేరీతిగా పరిగణింపబడును మద్రాసు ప్రభుత్వచర్యలు, విధానములు సరియైనవని ప్రభుత్వ దృఢవిశ్వాసం సభ్యుల సలహాకు కృతజ్ఞత తెలుపుమా, మద్రాసు ప్రభుత్వ విధానములో పొరపాటేమీ లేదని చెప్పిరి

రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి కొంత క్లిష్టముగనున్నమాటనిజమే భారత ప్రభుత్వ ఆర్థికస్థితి చాల క్లిష్టముగా నున్నమాట నిజమే రాష్ట్ర కార్యక్రమములో ప్రస్తుత పరిస్థితులలో ఎంతవరకు ధనసహాయం చెయ్యగలరో, చెయ్యలేరో మాత్రమే భారత ప్రభుత్వం తెలిపినారు అట్టిస్థితికి లోబడి రాష్ట్రప్రభుత్వం స్వకీయవిధానములను నిర్ణయించుకొనగలదు అంతమాత్రమున భారత ప్రభుత్వం రాష్ట్ర కార్యక్రమములకు విరుద్ధముగా నున్నదని భావించరాదు భారత ప్రభుత్వ ఆర్థికస్థితిని గమనించియే సామధూతి పూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వం వర్తించుచున్నది

జమీందార్లకు నష్టపరిహార మిచ్చుట ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వమునకు కొంత కష్టముగా నుండవచ్చును కాని పరిహారముగా న్యాయోచిత భాగము నివ్వకుండా జమీందారీలను రద్దుపరచరని డా॥ రాజన్ గారు వాగ్దానమిచ్చిరి జమీందారీ రద్దు బిల్లును వెంటనే అమలుపరచవలసినదే లేనిదీ ప్రభుత్వం జాగ్రత్తగా గమనించి వర్తించగలదు కాని ఆర్థికంగా రాష్ట్రమునకు హాని కలిగించునట్లు ప్రభుత్వం వర్తించదని డా॥ రాజన్‌గారు వాగ్దానమిచ్చిరి

ఆహారపరిస్థితిని రాష్ట్రప్రభుత్వం తప్పకుండా సులువుగా పరిష్కరించగలదని డా॥ రాజన్‌గారు చెప్పిరి అయితే సభ్యుల సహకారం ప్రజల సహకారం ప్రభుత్వమున కవసరం గత సంవత్సరం భారత ప్రభుత్వం మనం కోరినంత ఆహారమివ్వకపోయినమా ఆహారపరిస్థితి గట్టెక్కినామ ప్రజలు సహకారము చేసినారు పేదప్రజలను రక్షించుని మిత్తం ఇప్పుడు తిరిగి అందరూ సహకారము చేయవలెను మున్ముందు ఆహారం కంట్రోల్ గురించి ఎట్టి కార్యక్రమము నమలుపరించవలెనో త్వరలో నిర్ణయించబడగలదు అక్టోబరు నవంబరు మాసములు ప్రతిసంవత్సరం గడ్డుమాసములే కాని ఇంతవరకూ గట్టెక్కినట్లే ఇప్పుడూ గట్టెక్కగలమని వారుచెప్పిరి ఇట్టి పేదరింపులు తెచ్చి ప్రజలలో భీతి వ్యాప్తిచేయరాదని డా॥ రాజన్‌గారనిరి ఈతరుణంలో ఆహారపరిస్థితి అనుకూలముగానే యుండగానే ఏదో ప్రకూదము వచ్చినట్లు ఎవరూ ప్రచారము చేయరాదనిరి

మద్యనిషేధంగురించి పేదలకు ప్రభుత్వంచేసిన వాగ్దానమును ప్రభుత్వం అనులంఘించు న్యాయమనిరి మద్యనిషేధ కార్యక్రమమును పూర్తిగా అమలుజరుపు మద్దేశముతో వాణిజ్య సుంకముద్వారా చాలినంత ఆదాయమును ఇప్పటినుంచే తెచ్చుకొనుచున్నారు కాబట్టి అమలు జరిపి తీరవలెను కాని శాసనపక్షములు, ముఖ్యంగా కాంగ్రెస్‌వాగులు, ప్రభుత్వమూకు తోడ్పడవలెను ప్రస్తుత క్లిష్టపరిస్థితిలో ఇట్టి కార్యక్రమమును జయప్రదముగా అమలుపరుచుటకు ప్రజల సహకారం లభించినచో ప్రభుత్వం నిరర్థకమనిరి సభాధ్యక్షుని కోరికపై విరామతీర్మానమును రాజా ముత్తయ్యచెట్టిగారు రుపసంహరించుకొనిరి

రాష్ట్ర కాంగ్రెసులకు కార్యదర్శి ఆదేశం

లక్నో, సెప్టెంబర్ 21 ఈ దిగువ విషయములకు సంబంధించిన భోగట్టా యావత్తూ పంపవలసినదని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ శంకర్‌రావుదేవు గారు అన్ని రాష్ట్రకాంగ్రెసు సంఘములకు తాఖీదులను పంపియున్నారు (1) హిందుస్థాన్ మజ్దూర్ సేవక్ సంఘ్, (2) జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (3) రాష్ట్రమునందు చేయబడిన కార్మికశాసనములు కార్మిక సమస్యలకు పరిశీలించి కాంగ్రెసు కార్మికవిధానమును సమన్వయ పద్ధతిని నిర్వర్తించుటకు కొన్ని సూచనలు కూడ పంపిరి

చిరాకా?

మీకు చిరాకుగాఉంటే చిలివరు మందగొడిగా ఉండి యుండవచ్చు

కార్టర్సు

వాడండి సేవించండి

నిశ్చయంగా గుణం కలుగుతుంది.. ఎర్రటి పాకెట్ ఉంటది

నెరసిన వెంట్రుకలు

రంగులు వాడవద్దు మా నూనె వాడండి 30 యేండ్లివరకు మీ జుట్టును నల్లగా వుంచును కొద్దిగా జుట్టు నెరిస్తే రు 2/-లు బుడ్డిచాలును ఎక్కువ నెరిస్తే రు 3/8- బుడ్డి వాడండి తలంతా నెరిస్తే రు 6/- బుడ్డి కొనవలెను పనిచేయకపోతే ఖరీదు రెట్టింపు వాపసు అది పెదరుకు కిర్లకు టానిక్కు

Viswakalyan Oushadhalaya, 99 Premchand Baral St Calcutta 12

అంధ్రమహాజనులకు దసరా కానుక!!

రేడియో సచిత్ర తెనుగు పక్షపత్రిక

రేడియోకు సంబంధించిన టెక్నికల్ విషయాలు, ప్రోగ్రాములు, కథలు, కళలు, రాజకీయవ్యాసాలతో ఆంధ్ర వైజ్ఞానికాభివృద్ధి శ్రద్ధతో ముఖంగా కృషిచేయడమే 'రేడియో' పరమాశయం

ఏజన్సీలు, ప్రకటనలు - వగైరా వివరములకు వెంటనే వ్రాయండి

విడిపత్రిక 0-8-0 సం॥ చందా 12-0-0

The Managing Editor 'RADIO' Gudivadavari St, Vijayavada

మద్రాసు కినిమా సెంట్రల్

25-9-48 శనివారంనుండి 4 వ వారము

భరణీ పిక్చర్సు వారి

రత్నమాల (తెలుగు)

భానుమతి, నాగేశ్వరరావు, సి ఎస్ ఆర్ డా॥ సుబ్బారావుగార్లు నటించినచిత్రం

రోజు 3 ఆటలు మ॥ 2-45, సా॥ 6 గం॥ లు రా॥ 9-30 గం॥ లకు

మంగళవారం సెలవు

అవి మంచివి.. అవే విల్సు

6 అణాలకు 10

అమలులో వున్నచోట లోకల్ టాక్సు అదనము

WILLS'S Navy Cut MEDIUM CIGARETTES

TRADE MARK

W.D.&H.O.WILLS Bristol & London

NC/30 W D & H O WILLS BRISTOL & LONDON

అన్నిరకముల బీమాకు

జీవితము

అగ్ని

నౌకా

మోటార్

మున్నగువాటికి మాతో సంప్రదించుడు.

న్యూ గ్రేట్

ఇన్‌స్యూరెన్సు కంపెనీ

ఆఫ్ ఇండియా లిమిటెడ్.

(బరోడాలో స్థాపింపబడినది.
పరిమిత బాధ్యతపరిమితమైనది.)

గొప్ప ఇండియన్ కాంపోజిట్
ఇన్‌స్యూరెన్సు కంపెనీలలో ఒకటి.

ప్రిన్సిపల్ ఆఫీసు :
45/47 అపోలోవీధి, ఫోర్టు, బొంబాయి.

మద్రాసు బ్రాంచి :
121-ఏ, ఆర్మీనియన్ వీధి, జి. టి. మదరాసు.

మద్రాసు ప్రెసిడెన్సీలో
ఇతర ఆఫీసులు :
కాలికట్, మంగుళూరు, కొచ్చిన్,
బెంగుళూరు, బెజవాడ, మధుర వగైరా.

ఏ. శ్రీనివాసరావు,
ఎం. ఏ. బి. ఎల్.,
బ్రాంచి మేనేజరు.

అమ్మకము

రెడీ షిప్‌మెంటుకు టైపు I. D. M.
ఫ్లాలర్ 6 BHP 1000 RPM సింగిల్
సిలిండర్ డీసెల్సు సరసమైన ధరలలో
రెడీ స్టాకులలోనుండి యింజనులు దొరకును.
గూడ్సు దొరకును. వివరములకు :

ఇండో లంకా ట్రేడర్సు,
38, లింగి చెట్టి వీధి, మదరాసు.

ప్రకటన

గుంటూరు జిల్లా, స్టూవర్టుపురము
కావురస్తులున్నూ మా కంపెనీలో 50484
నెంబరు పట్టాదారున్నూ అగు సాతు పాటి
వివేరము తమ కొవంగదివి పైపట్టా ఎచ్చటనో
పోయిన దయి దూప్లికేటు పట్టాను యివ్వ
వలసినదిగా కోరియుండిరి. ఈ నేది లగాయితు
వెలదినములలోపుగా యెందువిషయమై ఆక్షేపణ
లున్నయెడల మాకు తెలుపకోరెదము. లేని
యెడల వీరికి దూప్లికేటు పట్టా జారీచేయబడును.

ధూర్జటి సుబ్రహ్మణ్యం,
ఎం. ఏ., ఎ.ఐ.ఎ, ఎస్. ఎస్. ఎస్. (లండన్)
కార్యదర్శి.
ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.,
21-9-48. మచిలీపట్టణము.

నోటీసు

చిత్తూరు ప్రిన్సిపల్ డి॥ ము॥ కోర్టు
O. S. No. 584 of 1947.

వాది : రాజా కె. జె. వి. నాయనింగారు.
ప్రతివాదులు : మోహనరావు, తదితరులు.

తూర్పుగోదావరిజిల్లా జగ్గంపేటలో
యుండు వెంకటరావు కుమారుడు
సి. హెచ్. మోహనరావుకు నోటీసు.

పైనెంబరులోనివాది రు.2812-13-6
లను రాబట్టుటకై నీపైనను, డి.రాజ
అయ్యంగారి పైనను న్నూ దావా తెచ్చి
యున్నందున సదరు దావా 4-10-48 తేదీన
విచారణకు వాయిదా వేయబడియున్నది.
ఆ దినము ఉదయం 10 గంటలకు పైకనిన
కోర్టులో నీవు హాజరుకానియెడల నీపరోక్ష
ములో తీర్పునిచ్చబడును. అని తెలియపర
చడమైనది.

చిత్తూరు, 22-9-48. | కె. రామనాథన్,
వాది వకీలు.

అంట్లు, విత్తనములు

అక్టోబరు, నవంబరు మాసములలో వేయడా
నికి-ఇంగ్లీషు పైపు-ఇండియన్ కూరగాయ విత్త
నములు పూలవిత్తనములు 20 ప్యాకెట్లు 4-0-0.
నాగన్న బ్రదర్సు, ఆలసూరు, బెంగుళూరు.

టెండరు

విజయవాడ మునిసిపాలిటి

ఆయుర్వేద డిస్పెన్సరీలకు టేకు
కాయ్యా సామానులు సప్లయి చేయుటకు
6-10-48 సా. 4 గంటలవరకు సీలువేసిన
టెండర్లు తీసికొనబడును. టెండరు డిపా
జిటు రు 100/-లు మిగతా వివరములు మర
తులు మున్నగునవి రు 5/-లు చెల్లించి దిగువ
సంతకముదారుమండి తెలిసికొనవచ్చును.

ఎస్. ఎన్. పి. అర్మగ కవిరాజ్,
కమీషనరు.

ఉబ్బసం మందు

ప్రపంచప్రఖ్యాతిగాంచిన "లక్ష్మణఝూతి" 18-10-48
పూర్ణిమనాడు ఒక మోతాదు తీసుకుంటే ఉబ్బసం
పూర్తిగా వదలిపోతుంది. బాబులు ఇంగ్లీషులో
వ్రాయాలి.

MAHATMA SREE JANKI SEWASHRAM
P. O. Chitrakot (U. P.)

జిల్లా బోర్డుల ఎన్నికలు

మదరాసు, సెప్టెంబరు 23:

ఈదిగువ జిల్లాబోర్డులు ఎన్నికలు జరిగి నవో అక్టోబరు 1 నుండి కాక 1949 జనవరి 1 తేదీ నుండి గ్రామ్తపంచాయతీ బోర్డులు పని చేయునని ప్రభుత్వం వారు ప్రకటించిరి : విశాఖపట్నం, తూ॥గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరు, నెల్లూరు, కడప, కర్నూలు, బళ్లారి, అనంతపురం, చిత్తూరు మిగిలిన అరవజిల్లాలు.

కృష్ణవంతెన నియమాలు

విజయవాడవద్ద రైల్వేవంతెన పైని, గన్నవరంవద్ద విమానాశ్రయమునకును కృష్ణ జిల్లా కలెక్టరు అనుమతి లేనిది ఎవ్వరు పోరాదని భద్రతాచట్టం ప్రకారం ప్రకటించబడెను.

రైల్వేవంతెనకు 300 గజాలయిటు నుండి, అటునుండిగూడ వంతెన దిగువగా పోయే తడివలన్నింటికి గూడ యిట్టి నిషేధం గలదు. మిలిటరీ పోలీసు రైల్వే వారలకు యీ నియమాలు వర్తించవు.

అక్టోబరు 8, 9 సెలవు

వరయోజనుల ఓటింగుహక్కు నసుపరించి ఓటరులజాబితాలు తయారుచేయుటకు లెక్కలు గైకొనుటకుగాను అక్టోబరు 8, 9 తేదీలు రెండు సెలవుదినములుగ మదరాసు ప్రభుత్వంవారు ప్రకటించిరి.

మదరాసు హైకోర్టు సెలవులు

మదరాసు, సెప్టెంబరు 22 : మదరాసు హైకోర్టు మైకెల్మస్ సెలవుకై అక్టోబరు 18 నుండి 22 వ తేదీ వరకు మూయబడును.

మద్రాసు, సెప్టెంబర్ 22 : అన్నామలై యూనివర్సిటీ ప్రొవైస్‌చాన్సెలర్ గారు వైస్ ఛాన్సెలర్ పదవికి సర్ సి. వి. రామన్ గారి పేరూ సర్ కె. యస్. కృష్ణన్ గారి పేరూ సూచించినట్లునూ, వైస్‌చాన్సెలర్ గారు రామన్ గారికి ఆస్థానము ఇచ్చినట్లునూ తెలియుచున్నది.

నగరంలో ముస్లిం నిర్బంధితుల విడుదల

చెన్నపట్నం, సెప్టెంబరు 23 : హైదరాబాదుమీద చర్యప్రారంభమైన పుడు ప్రజాతంత్రీకరణ నుద్దేశించి నగరంలో అరెస్టుచేయబడిన 74 ముస్లిం నిర్బంధితులు విడుదల చేయబడుచున్నారు.

విశాఖ ఏజన్సీ మహాజనసభ

చెన్నపట్నం, సెప్టెంబరు 21 : విశాఖ ఏజన్సీ మహాజనసభ అరకువాలీలో ఈ నెల 27 న శ్రీమతి, చిడిం రాధాబాయమ్మ గారు (కొండజాతి స్త్రీ) అధ్యక్షతను జరుగును. బెజవాడ గోపాలరెడ్డిగారు సభను ప్రారంభించెదరు. పార్వతీపురం తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు యస్. వి. రామమూర్తిగారు పతాకోత్సవం జరుపుదురు.

కృష్ణా, గోదావరుల నీటి మట్టం

చెన్నపట్నం, సెప్టెం 22 : ఈ నెల 20వ తేదీన కృష్ణలో విజయవాడ వద్ద 7.4 అడుగుల నీరు, గోదావరిలో ధవళేశ్వరం వద్ద 3.6 అడుగులనీరు ఉన్నది.

డిగ్రీలు

ఎస్. కామేశ్వరరావుగారికి పి. హెచ్ డి. డిగ్రీ వెం. వెంకట్రామయ్యగారికి ఎం. లిటు డిగ్రీ మదరాసు విశ్వవిద్యాలయం సిండికేటువారొసంగిరి.

కార్పొరేషను భవనములలో రికార్డు రూముపై కట్టిన మేడభాగం నిన్న మేయరుగారు తెరచిరి. దానిలో చీఫ్ అకౌంటెంటు కార్యాలయం స్థాపించెదరు.

మదరాసు సెంట్రలు పాలిటెక్నిక్ పాఠశాల (బ్రాంచ్)యందు 24 తేదీ 5 గ. ఆంధ్రవిద్యార్థి సమితి ప్రారంభోత్సవం సర్. ఎస్. పి. రామమూర్తిగారి అధ్యక్షతను జరుగును. గౌ॥ శ్రీ కళా వెంకట్రావు గారు ఉపన్యసింతురు.

ఉద్యోగవార్తలు

చెన్నపట్నం, సెప్టెం 22 శ్రీ జి.వి. కృష్ణ రెడ్డిగారు కడప ఏరియా రేమనింగ్ ఆఫీసరుగ నియమింపబడిరి.

గుంటూరుజిల్లా పోస్టుమెన్ సంఘ సమావేశం

గుంటూరు, సెప్టెం 20: ఈ జిల్లా పోస్టుమేన్ సంఘ సాధారణ సమావేశము నిన్న నిచ్చట ప. హనుమంతరావుగారి అధ్యక్షతను జరిగెను. పెద్ద పోస్టాఫీసు డిప్యూటీ పోస్టుమాస్టరు పోస్టుమెన్ యెడ చూపుచున్న పైఖరిపై పోస్టల్ సూపరింటెండెంటువారికి మహజరు పెట్టుకొనవలెనని, పోస్టుమెన్‌గా వుండిన సుమాస్థాలయినవారి యెడ ఉద్యోగులు మర్యాద చూపకుండుట న్యాయముకాదని తీర్మానించిరి.

తెనాలితాలూకా రైసుమిల్లర్ల ఆసోసియేషన్ సెప్టెంబరు 21 వ సభాపితమయ్యెను. దీనికి ఈమని అప్పిరెడ్డిగారు అధ్యక్షుడుగ ఎన్నుకొనబడిరి.

కైరో, సెప్టెం 21 : ఈజిప్టు రాజధానిలోని యూదుపేటలో ఒక బాంబుప్రేలి మూడు వాల్లు భవనాలు కూలిపోయినందున 9 మంది మరణించుట, 10 మందలు 20 మంది గాయపడుట జరిగినది.

తక్కువ వున్నచోట రైత్వారీరేటుకు పెంచరాదను సవరణ తిరస్కరణ

జమీందారీ రద్దుబిల్లు క్లాజువారిచర్చ

మద్రాసు, సెప్టెంబరు 23: నేడు మద్రాసు అసెంబ్లీలో జమీందారీ రద్దు బిల్లుపై చర్చ ప్రారంభమైన పుడు క్లాజు 19 కి శ్రీ కాశేశ్వరరావు సవరణను ప్రతిపాదించుచూ, గ్రామములో కాని, ఎస్టేటులలోగాని, గ్రామములుగా గాని ఉన్న నాకరు ఇనాములను అనభవించుచున్నవారికి రైత్వారీ పట్టాల నివ్వవలెననియు, దేవాలయ ఇనాములకు, మత సంస్థలయొక్క, విద్యా సంస్థలయొక్క ఇనాములకు మాత్ర మివ్వరాదనియు చెప్పిరి. రైతులయొక్క ప్రస్తుత స్థితికి భంగమును కలుగజేయరాదు. ఇట్టిపని కాంగ్రెసు విధానమున కనుకూలముగా నుండునని కాశేశ్వరరావుగారనిరి.

శ్రీయుతులు రాఘవయ్య, భావ్యం, కాశేశ్వరరావుగారిని బలపరచిరి.

శ్రీ వెంకటరావు సమాధానమిచ్చుచూ, మత సంబంధము మొదలైన ఇనాముల విషయమై కాశేశ్వరరావుగారి ప్రతిపాదన ప్రకారము ప్రభుత్వమే సవరణను ప్రతిపాదింపగలదనియు, మిగిలిన సూచనలు అంగీకారయోగ్యములు కావనిరి. అసలు ఈ క్లాజువలన నష్టపడునది ఒక్క రాష్ట్రములో ఇనాము గ్రామముమాత్రమే. దాని కారకై న్యాయమును సరిపుచ్చుకొనవలసుట భాగ్యముకాదనిరి.

మత సంబంధమైన నాకరు ఇనాములు కాని ఇనాములకే రైత్వారీ పట్టా లివ్వబడునని శ్రీ వెంకటరావు ప్రతిపాదించిరి. అది అంగీకరింపబడెను.

శ్రీ మునిస్వామిపిళ్లే భూమిని దున్నుట మొదలైన సేవలకై ఇచ్చిన ఇనాములను కూడ నాకరు ఈనాములుగా పరిగణించవలెనని ప్రతిపాదించిరి. మంత్రిగారు ఇట్టి ఇనాములే లేవనిరి. మునిస్వామిపిళ్లేగారు ప్రతిపాదన నుపసంహరించుకొనిరి.

19 వ క్లాజు అంతయు ఆమోదింపబడెను.

ఇరవైయవ క్లాజులో, సర్వేచేయుటలో, భూమిపై హక్కులను పోగొట్టుకున్న భూస్వామియొక్క ప్రతినిధికూడా పాల్గొనుటకు వీలుచేయవలెనని శ్రీ నరేశన్ చెట్టియారు ప్రతిపాదించిరి. జనాబ్ హుసేన్ ప్రతిపాదనను బలపరచిరి. కాని ప్రతిపాదన ఆమోదింపబడలేదు.

మీర్జాపురం రాజాగారు, సర్వేఖర్చుల నన్నింటిని ప్రభుత్వమే భరింపవలెనని "నిబంధన ప్రకారము రైతుగాని భూస్వామిగాని ఇచ్చుకొనవలసిన ఖర్చులుకాక" అను వాక్యమును తీసివేయవలెనని ప్రతిపాదించిరి. వెంకటరావుగారు సమాధానమిచ్చుచూ, రైతులుగాని భూస్వామిగాని ఇచ్చుకొనవలసిన ఖర్చులు సర్వేరాళ్ల కారకేగాన, ఈ సవరణ అనవసరమనిరి.

సవరణ ఉపసంహరింపబడెను.

20 వ క్లాజు ఆమోదింపబడెను.

శిస్తులను రైత్వారీరేటుకు పెంచరాదు

ఇరువది ఒకటవ క్లాజునకే వాక్యమును చేర్చవలెనని శ్రీ కాశేశ్వరరావు ప్రతిపాదించిరి. "రైత్వారీశిస్తులకన్న తక్కువ శిస్తులను రైతులు ఇచ్చుచున్నచో, అట్టి శిస్తులను పెంచరాదు." ప్రకాశంగారి అభిప్రాయమిదే. ఎక్కువ శిస్తుల నిచ్చుకొనుచున్న రైతులకు తగ్గింపు అవసరము కాని, తక్కువరేట్లున్నచోట శిస్తులను పెంచుట సమంజసము కాదు పైగా రెవెన్యూమంత్రిగారు భూమి శిస్తు సంస్కరణలు చేసెదమని చున్నారు. అట్టిచో ఉన్న శిస్తులను పెంచుట హాస్యాస్పదము. ప్రకాశంగారు రైత్వారీరేట్లే ఎక్కువ అని నిర్ణయించినారు. అయినను రెవెన్యూ మంత్రిగారిట్టి మంచి సవరణల నామోదింపరని తెలియును. మంత్రిగారికి న్యాయ కాళ్ళు అట్లుచెప్పినదందురని కాశేశ్వరరావుగారనిరి.

శ్రీ ప్రకాశం ప్రతిపాదనను బలపరచుచూ రెవెన్యూమంత్రి తన సూచనలను ఒప్పుకొనరని తెలిసినను, మంత్రిగారి సహచరులకు విషయము తెలియుటకై కూట్లాడుచుంటిమనిరి. ఈ బిల్లుద్వారా రైతుల కెట్టి కష్టములు కూడా కలగ గూడదని బాబూ రాజేంద్ర ప్రసాద్ యొక్కసూచన. కాని ప్రభుత్వము వారు తమ పనులను సమర్థించుకొను అవసరము కలిగినచో ఆ పనికి కాంగ్రెసు హైకమాండ్ ఆమోదము లభించిన దనుదురు. ప్రస్తుతము కాశేశ్వరరావుగారు ప్రతిపాదించిన సవరణ ఏమంత గొప్పది కాదు. మంత్రిగారు ఈ బిల్లుయొక్క ఉద్దేశ్యము రైత్వారీ రేట్లను రాష్ట్రమంతటా స్థిరపరచుటేనని చెప్పుచూ నుండిరి. బిల్లుయొక్క ఉద్దేశ్యమే తప్పు. 1802 నాటి శిస్తురేటును కాదని, ఈ రైత్వారీ రేట్లను అవలంబించు స్థితికి ప్రభుత్వమువారొచ్చిరి. తమిళనాడులోని భూములపై 1802 రేటు ప్రకారము శిస్తు వసూలు చేయబడుచున్నది. ఏది ఎట్లున్నను భూమిశిస్తు తగ్గింపు బిల్లులో "శిస్తును పెంచము" అని ప్రభుత్వమువారు హామీ నిచ్చిరి. తమిళనాడులోని రైతు లేల బాధపడవలెను? ఈ ప్రభుత్వమునకు, బ్రిటిష్ ప్రభుత్వము ఆశయో నిర్ణయించిన రైత్వారీ రేట్లే పవిత్రమైనవి. అంత అక్రమ మింకొకటి లేదు. ఈ రేట్లను కూలంకషముగా పరిశీలించవలెను. ఈ రెవెన్యూ మంత్రిగారి పరిశీలనలు కావు! తన ఇష్టముల కెంత వరకు ఈ రెవెన్యూ మంత్రిగారు సంతుష్టి పరచుకొను చున్నారో చూచుచునే యున్నాను. ఈ రెవెన్యూ మంత్రిగారిని బలపరచు సభ్యుల కంచరకు ఒక హెచ్చరిక చేయుచున్నాను. వారందరు రైతులకు సమాధానము చెప్పకొనవలసి యుండుకుని మరచిపోరాదు అని ప్రకాశంగారు చెప్పిరి.

శ్రీ రొక్కం రామమూర్తి ప్రతిపాదనను బలపరచుచూ, కష్టపడుచున్న రైతులకు పరిహారమిచ్చుటకు మారుగా, శిస్తు కూడా పెంచుట అక్రమమనిరి. విశాఖ జిల్లాలో కొన్ని జమీలలో భూమిశిస్తు పావలా మాత్రమే. వీరందరి శిస్తులను పెంచెదరా అని రామమూర్తిగా రడిగిరి.

వెంకటగిరి రాజాగారు మాట్లాడుచూ 1802 రేట్లు తమ కంగీకృతములే నని.

శ్రీ దిసమర్తి రామస్వామి ప్రతిపాదనను బలపరచిరి.

శ్రీ అల్లూరి సత్యనారాయణ మాట్లాడుచూ, ఈ ప్రతిపాదన రైతుల కనుకూలమైనదనిరి. ఈ సవరణను ఒప్పుకొనవలసినచో, ఎక్కువ శిస్తులను తీసుకొనుచున్న జమీందార్లను సమర్థించినవారమగుదుము. వివేకమున్న ప్రతి సభ్యుడూ ఈ సవరణను ఆమోదింపవలెను. త్వరలో శిస్తు సంస్కరణలను చేయనున్నామను మంత్రిగారు ఈ సవరణను ఆమోదింపకుండుట సమంజసముకాదు. రైతు శ్రేయస్సు కోరిన సభ్యులందరునూ ఈ సవరణను బలపరచవలెను అని శ్రీ సత్యనారాయణ అనెను.

శ్రీ భావ్యం మాట్లాడుచూ అసలు బిల్లు పేరులోనే రైత్వారీ విధానమును ప్రవేశపెట్టవలెనని ఉన్నదనిరి. ఇప్పుడు రైత్వారీ విధానము సెంత విమర్శించినను లాభములేదు. శిస్తులను పెంచరాదనుట సరియే. కాని రాష్ట్రమునకంతకు ఒకే శిస్తు పరిమితి యుండుట అవసరము. కాన ఈ సవరణను ఆమోదింప వీలులేదని భావ్యంగారనిరి.

శ్రీ యస్. యస్. వరదాచారి ప్రతిపాదనను వ్యతిరేకించుచూ, ఈ సవరణ సశాస్త్రీయముగా లేదనిరి. రాష్ట్రమున కంతకు ఒకే శిస్తువిధానముండుట అవసరము. బిల్లుయొక్క పద్ధతిలో అనేక లోపము లుండవచ్చును. ప్రకాశంగారి అభిప్రాయములయెడ నాకు అత్యంత గౌరవమున్నది. ఆయన అసలీ రైత్వారీ విధానమే సక్రమముకాదని మొదటినుంచి చెప్పుచున్నారు. నేడు దేశములోని వస్తువులురలు పెరిగిపోయినవి. వాస్తవమునకు రైత్వారీరేట్లు ఏమంత పెద్దవికావు. ప్రభుత్వము నేడు రూ. 12॥కోట్లు వ్యయము చేయవలసియున్నది. ప్రభుత్వము శిస్తులను వసూలు చేయకుండగా నడవలేదు. శిస్తుల నధికము చేయవలెను. అవసరమని తోచినచో రైతులకు సౌకర్యముల నధికము చేయుదు. అంతియేగాని ముందు ముందు ఓట్లను సంపాదించుటకు హేతు రహితమైన ప్రతిపాదనలను చేయవలదని వరదాచారిగా రనిరి.

శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుచూ వరదాచారిగారికి పిచ్చి ఎక్కినదనిరి.

శ్రీ కె. వరదాచారి :—యస్. యస్. వరదాచారి అనవలెను.

శ్రీ బ్రహ్మానందరెడ్డి :—యస్. యస్. వరదాచారిగారికి మూలాలుగా పిచ్చి ఎక్కినది.

శ్రీ యస్. యస్. వరదాచారి :—కొందరు సభ్యులకు తాము ప్రయోగించు పదముల అర్థము తెలియదు.

వెంకటగిరిరాజా :—ఒక సభ్యుడు మరొక సభ్యుని ప్రవర్తనానుగుణించి పిచ్చి ఎక్కినదని వ్యాఖ్యానము చేయవచ్చునా?

స్పీకర్ : బ్రహ్మానందరెడ్డిగారు ఆ మాటను ఉపసంహరించుకొనవలెను.

శ్రీ బ్రహ్మానందరెడ్డి : ఉపసంహరించుకొనుచున్నాను. వరదాచారిగారు ఈతడవ ఒక్కసారిమాత్రమే ప్రభుత్వముతో ఏకీభవించిరి. రైతులపేలు చేయవలెనన్నచో శిస్తులసేల అధికము చేయవలెను. ఒక్క శిస్తులలోనే సమత్వమును అమలు జరుపవలెనా? పరిహార విషయములో స్థితిని మార్చవలెనను అభిప్రాయముతో, శిస్తులను పెంచుట అన్యాయమనిరి.

శ్రీ కాశేశ్వరరావు మాట్లాడుచూ వరదాచారిగారు తాము తెలివైనవారమనుకుందురనియు, తాబట్టిన కుందేటికి మూడుకాళ్లనేబాపతనియు అనిరి.

(ఇంతలో కె. వరదాచారిగారు లేచి, "అన్యుక్తివరదాచార్లిఅనుట బాగుగాలేదు. ఎస్. ఎస్. వరదాచారి అని స్పష్టముగా అనవలెను" అనిరి) శ్రీ కాశేశ్వరరావు, ఈ శిస్తుల వధికముచేయుట మూలముచున్న నక్కడ పై తాటిపండుపడినట్లున్నదనిరి. తక్కువ ఆస్తులుగలవారికి, పారవంతమైన భూమిలేనివారికి శిస్తులను తగ్గించుటకు బదులు, జమీందార్లకు పరిహార మిచ్చుటకై శిస్తును హెచ్చుట అన్యాయము. వృద్ధులును కలవారు, రైతులు ముఖమును తిరిగి చూడవలసినవారు ప్రభుత్వముతో ఈ విషయములో ఏకీభవించరాదనిరి.

మంత్రిగారి సమాధానం

శ్రీ కళా వెంకట్రావుగారు తాము నేడు వింతపాత్రలో నుంటిమనిరి. తామున్నక్తి అయినా తామొంకపార్టీకి ప్రభుత్వమునకు సంబంధించినవారమనియు, వ్యక్తిగత అభిప్రాయములు ఎటుల ఉన్నను పార్టీవారందరూ భిన్నముగా నడువరాదనిరి.

రాఘవయ్య, విశ్వనాథం, ఇస్మయిల్ గారు మంత్రిగారి ప్రకటనకు ఆక్షేపణ తెలిపిరి. పార్టీశిక్షణ మరచిపోరాదని రెవెన్యూమంత్రిగారు చెప్పుట సభామర్యాదకు విరుద్ధమనియు, ఓటు ఫలానావిధముగా చెయ్యమని రెవెన్యూ మంత్రి చెప్పుట తగదనియు స్పీకరు రూలింగు ఇవ్వవలెననిరి. ఇస్మాయిల్ గారు ఆక్షేపణ తెలిపిరి.

మంత్రిగారు ఓటు ఫలాన విధముగా నివ్వమని చెప్పివుండరనియు ఎలెక్షన్ ప్రణాళిక వివరముల గుర్తుపుంచుకొనవలెనని తెలిపిరనియు తెలిపిరి.

విశ్వనాథంగారు; మంత్రిగారు మాట్లాడినది సంక్షిప్తలేఖకునిచే చదివించవలెననిరి. మంత్రిగారు ఓటు తమ కివ్వమని చెప్పలేదనిరి.

అరడజను సందర్భములలో తప్పు హెచ్చుచోట్ల రైతుల పన్నుల హెచ్చింపబడవనగా పైడా వెంకటనారాయణగారు ఎందుకు సవరణను ఆమోదించరాదని అడిగిరి. రైతులను ఎచ్చటనో బలియిచ్చుచున్నామని ఒక సభ్యుడన్నది సరిగాదనియు 100 గ్రామములలో గూడా పన్నులు హెచ్చువనిరి. కొద్ది సందర్భములలో గాబట్టే సమతామాత్రమునకు కట్టుబడివుండుట తగునని! నువ్వు బియ్యం పట్టుకోరా. నేను ఊక తెస్తా. ఇద్దరమూ ఊదుకు తిందాం' అనటం సరిగాదనిరి. కొన్ని అణాలు 3,4 అణాలు మాత్రము హెచ్చినవిగాని అంతకన్న హెచ్చుపన్ను హెచ్చుటలేదనిరి. రైత్వారీ సంస్కరణ కాసనము రానున్నదనిరి.

— కాంగ్రెసు అధ్యక్షుని, కాంగ్రెస్ హైకమాండుని సభ్యులు తెచ్చుట మంచిదిగాదనియు, తమ వాదనకు వ్రాతపూర్వకముగా ఆధారము వున్నదనిరి.

ఈ బిల్లులో రెండు విధములుగా రైత్వారీపన్నులు ఉండుట తగదనిరి. రైత్వారీవిధానము సర్వోత్కృష్టముగా వున్నదని తా మంగీకరించుటలేదనియు, అదిసూడా బాగుచేయవలసివున్నదనియు మంత్రిగారు తెలిపిరి.

శ్రీ కాశేశ్వరరావుగారు రైత్వారీ రేట్లు అన్ని జిల్లాలలోనూ సమముగా లేవనియు, యివి సమముగా ఉండవలెననుట అర్థములేదనిరి. ఇది యింగిత జ్ఞానమునకు సంబంధించినదనిరి. అర్థికముగా లాభపాటిగా లేని భూములలో పేదరైతుకు 2 అణాల చొ॥ హెచ్చించినా కష్టమేనని. రెవెన్యూ మంత్రిగారు హేతువునకును, సమత్వమునకు ఔదార్యమునకు దూరులైనారనిరి.

రెవెన్యూ మంత్రిగారు తాము కాశేశ్వరరావుగారి సహాయ కార్యదర్శిగా పనిచేసివుంటిమనియు, తమకు ఔదార్యములేనిచో కాశేశ్వరరావుగారు సేవ్యకపోవటమే కారణమనిరి. బుద్ధిహీనత అని, ఇంగితజ్ఞానశూన్యులనీ, ఔదార్యరహితులనీ చెప్పి ప్రయోజనములేదనిరి.

కాశేశ్వరరావుగారి సవరణ ఓటుకు పెట్టబడి వీగిపోయినట్లు ప్రకటించబడెను.

కె. భావ్యంగారు, జమీందారీలో రైత్వారీ సెట్లమెంటుచేయు ప్రకటన, ఈ చట్టం అమలు జరిగినవెంటనే ప్రకటించి, ఈశాసనసభ ఆమోదానికి పంపాలని ఒక గ్రాత్తి సబు క్లాజు ప్రతిపాదించిరి. ప్రభుత్వంవారి యిష్టానికి విడువక శాసనసభ నిర్ణయానికి వదలుట మంచిదనిమాచించిరి. ఐ. రాఘవయ్యగారు బలపరచిరి. కె. విశ్వనాథంగారు కూడ బలపరచుచు, కోర్టులకు అపీళ్ళు కూడదని భయపడిన ప్రభుత్వంవారు శాసనసభా ఆమోదం కొరకు పంపుటకు పనకతీయరాదనిరి. ప్రభుత్వంవారి కట్టిభయం లేదన్న మంత్రిగారు, యీ సవరణ అంగీకరించుటకు భయపడ రనుకుంటానని. కోటి 28 లక్షల యకరాల శిస్తు విధానం మారుస్తున్నపుడు, యే సిద్ధాంతాలతో మారుస్తున్నారో సభవారికి తెలుపుట మంచిది.

రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్లు రిసీవరులుగా నియమింపబడినపుడు పేషుకసుకు సరిపోయినట్లుగా శిస్తులు తగ్గిస్తున్నారనియు, జిల్లా జడ్జీలకు అప్పీలుచేస్తే, ఏంచేయాలో తెలియక రిసీవరులు ఉత్తరువులకు ఎదురు చూస్తున్నారనియు, అట్టిశిస్తులు ఎన్నో గలవనియు చెప్పిరి. ప్రస్తుతపు సెట్లమెంటు నిబంధనలు మారకుండా ఉంటాయో, ప్రభుత్వంవారు ఎప్పుడు అభిప్రాయం మార్చుకుంటారో తెలియనుకనక, సెట్లమెంటు జరిగినపుడల్లా కాసనసభకు తెలియచేయుట మంచిదనిరి.

వి. రాఘవయ్యగారు, ఒకసారి మార్చిన శిస్తులు అన్యాయంగా నన్యాయని ఎంత మొర్రపెట్టుకున్న తిరిగి సవరించరానియు, సర్వదా పెంచాలనే ప్రభుత్వంవారు కోరుతూ వుంటారుకనుక, ముందుగనే కాసనసభలో అంగీకరింప కోయాలని కోరిరి.

రెవెన్యూమంత్రిగారు జవాబు చెప్పుతూ, 5810 పైగానున్న ఎస్టేటుల సెట్లమెంటుల ప్రకటనలన్నీ యీసభలో చర్చించాలంటే సబబుకాదనియు, సిద్ధాంతాలు చర్చించుటకు అవకాశంయివ్వ నంగీకరింతుననిరి. ఈ సవరణ అంగీకరింపలేనిరి.

భావ్యంగారు బదులుచెప్పుతూ వేలకొలది ప్రకటన లున్నాయికనుకనే కాసనసభ అనుమతి పొందాలనిరి. సెట్లమెంటు చర్యలు 1934 నుండి జరుగుచున్నాయి. ఇపుడు గ్రాత్తసిద్ధాంతాలు అమలు జరుపుతున్నారుకనుకనే, లక్షలకొలది రయితులకొరకే, యీ సిద్ధాంతాలు ప్రతిపాదిస్తిమను విషయంలోను సభలోనే చర్చించాలనిరి.

64 క్లాజులచట్టమె యింతకాలమవుతూ వుంటే 5000 ప్రకటనలు యీ సభలో చర్చించాలంటే యీ చట్టం యీతరంలో అంగీకరింప బడనేరదనిరి. సవరణ ఓడిపోయెను,

సెట్లమెంటు ప్రకటనపై కోర్టులో ఫిర్యాదుకి అవకాశం ఉండరాదను 4 వ సబుక్లాజు తీసివేయాలను సవరణను ఎస్. ఎస్. వరదాచారిగారు ప్రతిపాదించలేదు.

సవరణలో 5000 పైగానున్న ప్రకటనను కాసనసభలో చర్చించ కోరలేదనియు, అందరి సిద్ధాంతాలు చర్చించ కోరుచున్నామనియు, కోర్కెల నంగీకరింతును కాని సవరణలను అంగీకరించనని రిసీవ్యూ మంత్రిగారనుట భావ్యంకాదనియు, సిద్ధాంతాలు చర్చించుటకు అంగీకరించాలని విశ్వనాథంగారు సూచించిరి.

21 వ క్లాజు అంగీకరించబడెను. 22 వ క్లాజునకు సవరణ మంత్రి వెంకటరావుగారు ప్రతిపాదించుచుండగా, 4 గంటలయినందున, చర్చముగించి, ఆర్థికస్థితిని గూర్చి ముత్తయ్యచెట్టిగారి అడ్జర్నమెంటు ప్రతిపాదన చర్చించబడెను.

క్రిమిసంహారకమగు మానుడు తైలము

జెర్మెక్సు సామాన్య దెబ్బలకు చర్మవ్యాధులకుఅనగా.గాయములు.కోతలు.వ్రణములు మొటిమలు. కీటకముల కాటులు. ఎగ్జిమా తామర మున్నగువాటికి అమోఘమైన గృహ చికిత్స యని అనేకమంది కనుగొనిరి.

అది క్రిములను చంపును.
గాయమును మాన్పును.
తయారుచేసినది:
లిటిల్సు ఓరియంటల్ బాం
అండ్ ఫార్మస్యూటికల్సు, లి



బాధలనొప్పులనుండి
సత్వర విముక్తి

మీ బాధ ఎంత దుర్భరమైనా దీర్ఘకాలంగా వున్నా. కొన్ని తుక్కులు జూమా ఆయిల్‌ను రుద్దితే కొద్ది నిముషాలలోనే బాధ తొలగిపోతుంది. ఈఅద్భుత పొరవాన్ని వాడిచూడండి!

జూమా ఆయిల్

అమర్‌చంద్ భోఘాదంద్

కెమిస్ట్సు అండ్ డ్రగ్గిస్టులు,
మద్రాసు 3.

దీపావళి అమ్మకము

15-11-1948 వరకు 12½% డిస్కౌంటు.



నెం.	రు.అ.పై.
110 రెట్టాంగులర్ క్రోం స్టీల్ బ్యాక్	39-8-0
115 .. పూర్తి రోల్డ్‌గోల్డు	52-8-0
111 కర్వెక్సు క్రోం స్టీల్ బ్యాక్	39-8-0
116 .. పూర్తి రోల్డ్‌గోల్డు	52-8-0
114 టానూ రోల్డ్‌గోల్డు స్టీల్ బ్యాక్	48-8-0
117 .. పూర్తి రోల్డ్‌గోల్డు	52-8-0

WESTERN AGENCIES (INDIA)
23, SADASHIV LANE, P. BAG - 3629, BOMBAY. 4.

NUA-148 A

ఎల్లప్పుడును ప్రసి

గంటల పంచాంగం

సర్వధారి సం॥ భాద్ర॥ బ॥ సప్తమి
1948 సం॥ సెప్టెం 25 శనివారం

సప్తమి రా 11-58 మృ తె 4-46
నక్షత్రం ప 10-18 ల 11-54 కు.

బ॥ అష్టమి సెప్టెం॥ 26 ఆదివారం
ఆ॥ అష్టమి రా 9 52 ఆరు రా 4-12 నక్షత్రం
ప 12.48 ల 2-32 కు.

ఆంధ్రపత్రిక

సర్వధారి సం॥ భాద్ర॥ బ॥ సప్తమి
శనివారం

లాభాల పంపకం

ఏవిధముగనైనను వస్తూత్పత్తిని అధికము చేయుటకు కేంద్రప్రభుత్వము గతసంవత్సరముగ విశ్వప్రయత్నములు చేయుచున్నది. ఇటీవల రెండుమూడు సంవత్సరములలో ఉత్పత్తి విపరీతముగ తగ్గిపోవుటకు గల కారణములను విచారించి, వాటిని తొలగించుటకు ప్రయత్నింపక, ఏవేవో విధానములను, మార్గములను అనుసరించుచుండెను. కాని ఈ విధానములేవియు సఫలము కాలేదు. ఉత్పత్తి పెరుగలేదు. కార్మికుల స్థితిని చక్కబెట్టుటకు ఎన్ని శాసనములు చేసినను, వారి వైఖరి, దృక్పథము మార్పు చెందలేదు. సమ్మెలు సాగుచునే యున్నవి. పారిశ్రామిక అశాంతి ప్రబలుచునే యున్నది. పరిశ్రమల నిర్వహణమునందును, పరిశ్రమల లాభములందును కార్మికులకు భాగమున్నగాని, పరిశ్రమ తమదేయను భావము వీరికి కలిగిన గాని వీరు శక్తికొలది, మనఃస్ఫూర్తిగ పనిచేయరని, వారు పనిచేసిన గాని ఉత్పత్తి పెరుగదని ప్రభుత్వము అభిప్రాయపడెను. శ్రమికులు, పారిశ్రామికులు భాగస్వాములె నను భావము కలిగిన గాని ఈ అశాంతి తొలగదని అభినివేశ కార్మికమంత్రి ఉద్ఘాటించెను. నిర్వహణయందు భాగస్వామ్యము లభించుటకు లాభములందు కార్మికులకు భాగము ఉండవలెనని ప్రభుత్వము లాభములపంపక విచారణకు నియమించిన ఉపసంఘము అభిప్రాయ పడినది. పదిమంది కష్టపడి పనిచేయుటవలన లభించిన లాభములను ఏ ఒక రిద్దరో అనుభవించుట అన్యాయమని, కష్టపడిన వారందరికి ప్రతిఫలమునందు భాగము ఉండినగాని అందరూ ఉత్సాహముతో పని చేయరని, అందరూ పనిచేసినగాని ఉత్పత్తి పెరుగదని కొందరి యభిప్రాయము.

ఇది పరిశ్రమలకు సంబంధించినంత వరకు మాత్రమె. వ్యవసాయము విషయములో మరికొందరు ఇంతకంటె తీవ్ర అభిప్రాయములను వెల్లడించిరి. సాగుచేయువానికి భూమిపై పూర్తిగ హక్కు భుక్తము లేర్పడినగాని సేద్యగానికి ఎక్కువ పండించుటకు ఉత్సాహము ఉండదనుచుండిరి. కనుక భూమికి ఖామందు ఎవరైనను, అతను ఎవరిచే సాగుచేయించుచుండెనో అట్టి వారికి భూమిపై హక్కు ప్రసాదింపవలెనని ఆందోళన జరుగుచుండెను. అట్లయిన పరిశ్రమలపై కూడ కార్మికులకు యజమానత్వము లభింపవలసి యుండును. అంతవరకు ఉత్పత్తి పెరుగుటకు అవకాశములేదు. కార్మికులకు ఇట్టి యాజమాన్యమును కల్గించుట అంత సులభము గాదని "వెంకట్రామన్ కమిటి" నివేదిక స్పష్టము చేయుచున్నది. ప్రస్తుతము ప్రజాస్వామిక ప్రభుత్వమునందు ప్రజలకు ఎంత ప్రమేయము ఉన్నదో, అంతటి ప్రమేయము కొన్ని పారిశ్రామిక సంస్థలందు కార్మికులకును కలదు. అయినను ప్రజాస్వామికమునందు ప్రజలు ఎంతటి సుఖమును అనుభవించుచుండిరో ఈ పారిశ్రామిక సంస్థలందలి కార్మికులును అంతటి సౌఖ్యమునే అనుభవించుచుండిరని చెప్పవచ్చును.

బ్రిటన్‌లో కార్మికప్రభుత్వము అధికారమునందున్నది. కొన్ని పరిశ్రమలను ప్రభుత్వమే నిర్వహించుచున్నది. అయినప్పటికిని సమ్మెలు తప్పలేదు. ఉత్పత్తిపెరుగలేదు. కనుక పరిశ్రమలయందు కార్మికులకు ప్రమేయము కల్పించినందువలన, పరిశ్రమలను పూర్తిగ ప్రజాయత్తంచేయుటవలన పరిస్థితులు చక్కబడగలవని భావించుట యథార్థ పరిస్థితులను గమనింపకపోవుటవలననే జరుగును. కార్మికులకు కనిష్ఠవేతనములు నిర్ణయింపబడినవి. యజమానులు కార్మికుల నివాసములు మొదలైన సౌకర్యములు కల్గింపవలెననికూడ శాసనములు చేయబడెను. ఇపుడు నికరలాభములనుండి కార్మికులకు వారివారి వేతనములనుబట్టి కొంత భాగమును పంచవలెనని "వెంకట్రామన్ కమిటీ" సిఫార్సుచేసినది. కమిటీ నివేదికే ఈ లాభముల పంపక విధానమువలన కార్మికులందరికి న్యాయము జరుగునని చెప్పుటకు వీలులేనట్లు స్పష్టము చేసెను. అంతియేగాక లాభముల పంపకము పద్ధతిని నిర్ణయించుట కూడ కష్టమని వీరినివేదిక సూచించెను. ఇందువలన కొన్నిసంస్థలందు శాంతి ఏర్పడవచ్చును. కాని అనేక పరిశ్రమలందు ఇప్పటికంటె ఎక్కువ అశాంతి ప్రబలగలదు. ప్రభుత్వము నిర్వహించు పరిశ్రమలు సైతము ఈ అశాంతికి గురిగాక తప్పదు. కార్మికులకు వారి శక్తి, సామర్థ్యమును బట్టి గాక వారి "అదృష్టమును"ను బట్టి ఎక్కువ ఆదాయము లభించుచుండును. అంతేగాక కొందరు పారిశ్రామికులు అధిక లాభాలపన్నును చెల్లింపకుండుటకు, లెక్కలు సరిపుచ్చినట్లె, తమ పెట్టుబడి, ప్రతిభవలన లభించిన లాభములు పూర్తిగ తమకు లభింపవుగదా యని లాభము లంతగ రానట్లు చూడవచ్చును. కమిటీ నివేదిక వారి సిఫార్సులు అంత ఆచరణయోగ్యము, సాధ్యము కావని స్పష్టము చేయుచున్నది. ఈ సిఫార్సులను అమలుచేయుట వలన వాటాదారులకు ఇతర పరిశ్రమలలోవలె, ఇంతకు పూర్వము వచ్చుచుండిన "డివిడెండు" రాకపోవచ్చును. అపుడు పరిశ్రమలకు ధారాళముగ పెట్టుబడి లభింపకపోవచ్చును. కొత్త పరిశ్రమలకు కార్మికులును దొరకకపోవచ్చును. ఇప్పటి ఏర్పాట్లు పూర్తిగ తారుమారు కావచ్చును. కొంతకాలము లాభములు పొందిన అనంతరము, ఇప్పటి అసాధారణ పరిస్థితులు తొలగినతరువాత, తక్కువ లాభములు లభించిన తిరిగి కార్మికులు అసంతృప్తి చెందవచ్చును.

అమెరికాయందు అయిదుసంవత్సరములు ఈ పద్ధతిని అమలుజరిపి అందువలన ఎట్టి ప్రయోజనము కలుగకపోవుటచే విరమించిరి. పారిశ్రామికముగ వెనుకబడి, ఇప్పుడిపుడే పరిశ్రమల విస్తరణకుప్రయత్నములు జరుగుచున్న భారత దేశమున ఇది ఫలప్రదము కాగలదని ఆశింపవీలు గాదు. అసలు సమస్య ప్రభుత్వమునకు అవగాహనకాలేదని చెప్పవలసియున్నది. ప్రస్తుతపు అసాధారణ పరిస్థితులలో ఎంత ఆదాయము వచ్చినను, కార్మికులు, నెలజీతములపైకాలక్షేపము చేయు మధ్యతరగతివారు తమ కనీసావసరములను తీర్చుకొనలేకుండిరి. ప్రస్తుత అశాంతికి, అదే కారణము. తగిన ఆహారము లేమిచేకార్మికులశారీరకశక్తికూడ క్షీణించి, వెనుకటివలె పనిచేయలేకుండిరి. యంత్రములుకూడపాతబడిపోయినవి. వాటినికూడ తొలగించి కొత్తయంత్రములను నెలకొల్పవలసియున్నది. వీటిని పరిష్కరించిన గాని ప్రభుత్వలక్ష్యము సిద్ధింపదు. త్వరపడి "వెంకట్రామన్ కమిటీ" సిఫార్సులను అమలుచేయక అన్నింటిని పరిశీలించి సమగ్రమైన సంస్కరణలను అమలుచేయుట అవసరము.

బ్రిటనుకు నెహ్రూ ప్రయాణము

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:— ది 11-10-48 తేదితో ప్రారంభము కానున్న కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశమునందు పాల్గొనుటకు మన ప్రధాని పండిత్ జవహర్‌లాల్ నెహ్రూగారు అక్టోబరు 5 వ తేదీన లండనుకు బయలుదేరెదరని తెలియుచున్నది.

బ్రిటనులో ప్రధాని 8 వారములపాటు బసచేసెదరు. లండనులో పనిముగించుకొని పారిస్‌కు వచ్చి అచ్చట కొలదికాలము మకాముచేసెదరు. ప్రధానమంత్రుల సమావేశమునందు చర్చింపబడు విషయముల 'అజెండా' లేమో తయారు చేయబడలేదు, కాని రక్షణ, విదేశాంగ వ్యవహారములు, సరఫరాలు, ఆర్థిక వ్యవహారము మొదలగు అన్ని సమస్యలపైనను, విపులమైన చర్చలు జరుపబడునని తెలియుచున్నది.

లండనులో నెహ్రూగారి కార్యక్రమమును, అచ్చటనున్న 'ఇండియా హైకమిషనర్' ఆఫీసువారు తయారుచేసెదరు.

పార్లమెంటు లేబరుసభ్యుల సూచన

లండన్, సెప్టెంబర్ 22: "బ్రిటిష్‌కామన్వెల్తులోని అధినివేశాలు, వలసరాజ్యాలు కలిసి ఒక 'తటస్థకూటమి' (అమెరికాతోనూ రష్యాతోనూ చేరకుండా) నిర్వరచవలెనని బ్రిటిష్ ప్రభుత్వం అక్టోబర్ 11వ తేదీన జరుగనున్న కామన్వెల్తు సమావేశంలో ప్రతిపాదించవలెను. దీనివలన యుద్ధం నివారించ బడుతుంది. ఈ కూటమి ఏర్పడిన తరువాత ఇతర దేశాలను కూడా దీనిలోకి ఆహ్వానించవలెను." అని బ్రిటిష్ పార్లమెంటులోని 6గురు కార్మిక పక్షసభ్యులు కామన్స్ సభలో ప్రతిపాదనను నేడు చేసిరి.

అంతర్జాతీయ పోలీసు దళమును నిర్మించు విషయమై బ్రిటిష్ ప్రభుత్వము ఐక్యరాజ్యసమితిలో కృషి చేయవలెనని కూడా ఈ ప్రతిపాదన సూచించుచున్నది.

భారత పార్లమెంటరీ ప్రతినిధివర్గ ప్రయాణం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23: కామన్‌వెల్తు పార్లమెంటు ప్రతినిధులసభ కామన్‌వెల్తులోని వివిధరాజ్యములమధ్య పరస్పర సామరస్యమును పెంపొందించుకొనుటకు బ్రిటిష్ ప్రభుత్వమువారిచే ఆహ్వానింపబడుచున్న కామన్‌వెల్తు పార్లమెంటు ప్రతినిధుల సమావేశములో పాల్గొనుటకు భారతశాసనసభ్యులు ఈ రోజు లండనుకు బయలుదేరిరి. భారత పార్లమెంటు అధ్యక్షులు జి. వి. మవలంకర్‌గారు ఈ ప్రతినిధి వర్గమునకు నాయకత్వము వహించిరి. ఇతర ప్రతినిధులు: సత్యనారాయణసిన్హా, పండిట్ రాకూర్‌దాస్ భార్గవా, పండిత బాలకృష్ణశర్మ, ఫ్రాంక్ అంథోనీ, శ్రీమతి హన్సా మెహతా, ఉపేంద్రవర్మ, యన్. కృష్ణమూర్తిరావు, యం. తిరుమలరావు, యన్. యస్. కాక్‌గార్లు.

ఈ ప్రతినిధివర్గము లండనులోనున్న తరువాత మూడు బృందములుగా విభజించబడి విభిన్నముగా పర్యటింతురు.

మొదటి బృందము బ్రిటను ఆధిపత్యములోనున్న జర్మనీలోనూ, రెండవ బృందము అమెరికా ఆధిపత్యములోనున్న జర్మన్ ప్రాంతములలోనూ, మూడవది బెల్జియం, హాలండులలోనూ; తరువాత స్కాట్లండు, ఉత్తర ఐర్లాండు, ఇంగ్లాండు ముఖ్యపట్టణములు పర్యటించి తిరిగి సమావేశమునకు లండను చేరుకొనుదురు.

హైదరాబాద్ భవిష్యత్ పరిపాలనా వ్యవస్థ

న్యూఢిల్లీలో ఉన్నతస్థాయి చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23: భారత ప్రభుత్వ సంస్థానముల శాఖ కార్యదర్శి వాపల్ పంగున్నీ మీనన్ హైదరాబాదు నుండి తిరిగి వచ్చుటతో, ఆ సంస్థాన భవిష్యత్ పరిపాలనా వ్యవస్థ విషయమై ఉన్నత స్థాయి సంప్రతింపులు ఇచ్చట ప్రారంభమైనవి. ఈ చర్చలు రెండురోజులు జరుగునని తెలిసినది. స్వామి రామానంద తీర్థ ప్రభృతి సంస్థాన కాంగ్రెస్ నాయకులు కూడ ప్రస్తుతమిచ్చటనే ఉన్నందున, ఈ విషయమై సంస్థాన కాంగ్రెస్‌కు గల అభిప్రాయములు కూడ భారత ప్రభుత్వమునకు తెలిసే అవకాశమున్నది. హైదరాబాద్ సంస్థానమునకు సంబంధించిన అన్ని విషయముల పైన తుది నిర్ణయములు ఢిల్లీలోనే జరుగునని దృఢముగ తెలియుచున్నది.

దక్షిణప్రాంత సేనాపతి లెఫ్టినెంట్ జనరల్ మహారాజశ్రీ రాజేంద్రసింహజీ, రక్షణ శాఖ కార్యదర్శి హెచ్. ఎం. పటేల్, ఇతర ఉన్నతోద్యోగులు, సంస్థానకాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థగారు కూడ ఈ చర్చలలో పాల్గొనుచున్నారు.

రాజేంద్ర సింహజీ నేడు ఉదయం ప్రధానామాత్యుడు పండిత్ జవహర్‌లాల్‌ను సందర్శించెను. తర్వాత గవర్నర్ జనరల్‌ను కూడ సందర్శించెను.

హైదరాబాదునుండి తిరిగి వచ్చిన పరిశీలకులు అచ్చట శాంతిభద్రతలు అతి శీఘ్రగతిని నెలకొనుటను గురించి ప్రశంచుచున్నారు. జిలెనున్యాలనూ, రాజకీయ ఖైదీలనూ విడుదలచేయుట ప్రజలలో స్థయిర్యము కలిగించుటకు చాల తోడ్పడెనని వారనుచున్నారు.

మిలిటరీపాలన గడువు

హైదరాబాద్‌లో ప్రస్తుతం మేజర్ జనరల్ జయంత్‌నాథ్ చౌధరి ఆధ్వర్యమున పాలనచున్న సైనిక పరిపాలన, అచ్చటి స్థితిగతులు పూర్తిగ మామూలు స్థితికి వచ్చువరకు అట్లనే సాగునని అభిజ్ఞవర్గముల వారను చున్నారు. ఇందుకు 6 మాసములైనను పట్టవచ్చునని కూడ ఒక అధికారి తెలిపెను. రజాకార్లు, కమ్యూనిస్టులు మొదలైన అరాజక మూకలు సంస్థానం లోపలి భాగంలో ఇంకా మెసలుచునే ఉన్నవని, అదికాక వివిధ ఉద్యోగ వర్గములలో చాలకాలముగ రజాకార్ల ప్రాబల్యము ఉంటూ వచ్చెనని, వీరందరిని అణచి వేయుటకు కొంతకాలము పట్టునని కనుక ఇప్పటప్పుడే ఇట్టి క్లిష్ట కార్యమును పౌర పరిపాలకులకు అప్పగించ రాదని కూడా సూచింపబడెను.

సంస్థాన కాంగ్రెస్ కార్యాచరణ సంఘ సమావేశం రేపు మధ్యాహ్నం 1 గంటకు జరుగును. వీరు సంస్థాన రాజకీయ పరిస్థితిని గురించి మాత్రమే చర్చించెదరని, పరిపాలనా వ్యవహారమును భారత ప్రభుత్వమునకు వదలివేసెదరని తెలిసినది. తాత్కాలిక మంత్రివర్గం ఏర్పాటు భారతప్రభుత్వమునకు దానికి ఉండవలసిన సంబంధము, ప్రజాపరిషత్తు ఎన్నికల సందర్భమున అనుసరించవలసిన విధానము విషయమై వీరు తమ సలహాల నిచ్చెదరని తెలియుచున్నది. 'పోరాట విరమణ' ప్రకటన చేయుచు నిజాము నియమించిన సలహాసంఘము ఇంకా పనిచేయుట లేదు కనుక నీరాజీ విషయముకూడా చర్చించి, దానిస్థానే వేరొక సంఘమును నియమింపవలెనేమోకూడ సూచించెదరని తెలియుచున్నది. నిజాం భవిష్యత్తు విషయం ఏమేమో చర్చించరని, ఆ నిర్ణయబాధ్యత ప్రజాప్రతినిధులకు వదలివేసెదరనికూడ తెలిసినది.

కార్యాచరణ సంఘము కార్యనిర్వాహకవర్గముగా మారునని చెప్పుచున్నారు.

స్వామి రామానందతీర్థ ఢిల్లీ వచ్చుటతోడనే, అఖిలభారత సంస్థాన ప్రజామండలి అధ్యక్షుడు 'షోలాపూర్' షేక్ అబ్దుల్లాతో టెలిఫోన్ ద్వారా మాట్లాడి, హైదరాబాద్ ప్రజల తరఫున, ఆయనకు అభినందనలు అందచేసెను. మండలికి చెందిన మిగతా నాయకులకు కూడ టెలిఫోన్, టెలిగ్రాఫుల ద్వారా సందేశములు పంపెను. స్వామిజీ 26 వ తేదీని ఢిల్లీ వెళ్లెదరని తెలిసినది.

మీర్జా ఇస్మాయిల్ రాక

సర్ మీర్జా ఇస్మాయిల్ బెంగుళూరు నుండి నేడు ఇచ్చటికి వచ్చెను. ఈయన కిష్రూ, పటేల్‌గార్లను సందర్శించి, హైదరాబాదు నూతన పరిపాలనా వ్యవస్థ విషయమై సంప్రతించి, హైదరాబాదు వెళ్లును. నిజాం నవాబు ఈయనను హైదరాబాదు రావలసినదిగా ఆహ్వానించిన విషయము తెలిసినదే.

భారత గవర్నర్‌జనరల్ చక్రవర్తి రాజగోపాలాచారిగారు నేడొక ప్రకటన చేయుచు తాము లండన్ చేసిన విజ్ఞప్తి ప్రకారం 2½ తేదీనవారు ఆనందనదికోర్పినములు హైద్రాబాదులో జరిపినట్లే చిన్నకులు కలుగకపోవుటకు అచ్చట జరుపవద్దని విన్నవించిరి.

సెక్యూరిటీల విడుదల

భారత ప్రభుత్వం, నిజాం ప్రభుత్వ సెక్యూరిటీలను విడుదలచేయు విషయమై ఆలోచించుచున్నట్లు తెలిసినది. లండన్ వీటిని స్తంభింపచేసిన సంగతి తెలిసినదే.

సంస్థానములో సివిల్‌పాలన

సికింద్రాబాదు, సెప్టెం. 23: నిన్న సంస్థాన సివిల్ పాలనాధికారం స్వీకరించిన డి. ఎన్. బాన్జే, నిత్యోపయోగవస్తువుల సరఫరా విషయమై ఎక్కువ శ్రద్ధవహించుచున్నట్లు తెలిసినది. కొలది మాసములుగ సంస్థానములో యిచ్చాల కొరతగ ఉన్నవి. బాన్జే అధికారం స్వీకరించినతర్వాత సంస్థాన సప్లయిశాఖ కార్యదర్శిని, టెక్‌స్టయిల్ కమీషనరుని పిలిపించి, బట్టలు, నూలు సరఫరా శీఘ్రముగ జరుగునట్లు చేయు విషయమై చర్చించెను. సంస్థానంలో ఇప్పుడు కోటి రూపాయల విలువ చేయు మాలకరకం గుడ్డ ఉన్నది. రాళ్ళ, బోళ్లలు ఏర్పడుట తోడనే పన్నర్ గుడ్డ వచ్చును.

బొంబాయి రేవులో సరుకు విడుదల

బొంబాయి, సెప్టెంబరు 23: ఈ మధ్య కొంతకాలముగ ఇచ్చటి రేవులో, హైద్రాబాదు పోవలసిన యంత్రపామ్రగ్రి వగైరా నిలిపివేయబడిన సంగతి తెలిసినదే. ఇప్పుడు వాటిని హైదరాబాదు పంపే సన్నాహం ప్రారంభమైనది.

నైజాం ప్రకటన

(1-వ పేజీ తరువాయి)

సర్వదా సంపూర్ణ సామరస్యముతోనే వుండెవి. నా పూర్వీకులు, నేను అనుసరించిన విధానఫలితముగనే ఈ సామరస్యభావ మేర్పడినది.

"ఈ ముగా రజాకార్ల సహాయముతో అధికారమునవున్న ఎనిమిది మాసముల లోనూ, అతి విప్రతికూలమైన రీతి విద్వేషమును తెచ్చిపెట్టినది; నా నిస్సహాయ పరిస్థితిలో నేను దానిని నిరాకరింపలేకపోతిని.

స్వయంకృతా పరాధఫలితముగ విషమ పరిస్థితి ఏర్పడగనే, తుదివరకు పోరాడుతామని తమ చేతులలో ఆయుధము తుపాకి గుండు వున్నంతవరకు ప్రతిఘటించెదమని ప్రగల్భములు పలికిన ఈ మూరా అదృశ్యమైనది. భారతసేనలు హైద్రాబాదుకు 40 మైళ్లదూరమున వుండగా లాయక్ అలీ మంత్రివర్గము రాజీనామా ఇచ్చినది. చేతి సైదంతగా పరిస్థితిని కాపాడవలసిన బాధ్యతను వీరు నాపైనే వదలివెళ్ళిరి; విశ్వాసపాత్రులైన కొందరు ముస్లిం ఉద్యోగులు మాత్రమేనా అండన వుండిరి. సంస్థాన భాగ్యోన్నతికి ఈ ముస్లిం ఉద్యోగులు ఏపరిపాలనవున్నను నిరంతరము సహాయ పడినవారు.

భారత యూనియన్‌నుచూసి నేను భయపడవలసిన అగత్యమే మీ లేదు. భారత యూనియన్ సార్వజనీన ప్రజాస్వామ్య రాజ్యమను విషయం నాకు తెలిసినదే నూటికి 86 శాతులు హిందూ ప్రజా బాహుళ్యముగల హైద్రాబాదు సంస్థానము ఎన్నటికీ ఇస్లాంరాజ్యము కాజాలదు. చిరకాల సంప్రదాయములకు అనుగుణముగ, గత కొన్ని శతాబ్దాలలోవలెనే, ఇప్పుడుకూడా నా ప్రభుత్వము భారత యూనియన్ ప్రభుత్వముతో వ్యవహారమన్నిటినీ స్నేహ, సౌహార్దపూర్వకముగ పరిష్కరించుకొనగలదనుటలో నాకెట్టి సందేహములేదు. బూటీలకు, ధనానికి ఆశపడి అన్యప్రాంతములనుండి హైద్రాబాదుకువచ్చిన వేలకొలది మూకుల సంస్థానమున్న ఇప్పటికీ విచ్చలవిడిగ విహరించుచున్నారు. భారతసేనల ఆదర్శ ప్రవర్తనవల్లను, నిగ్రహమువల్లను హైద్రాబాదు నగరము రక్షింపబడినది. ప్రస్తుతము పరిపాలన యావత్తు మిలిటరి గవర్నర్ ఆధీనమున వున్నది; వీరితో సంపూర్తిగా సహకరించవలసినదని మీకు ఆదేశించుచున్నాను. వీరి పేరు మేజర్ జనరల్ జె. ఎన్. చౌదరీ, లాయిక్ అలీ ప్రభుత్వము ఇదివరలో వివిధ ప్రాంతములకు పంపిన హైద్రాబాదు ప్రతినిధి వర్గము లన్నిటినీ రద్దుచేయుచూ ఉత్తర్వులు జారీ చేసితిని; విష ప్రచారమును నమ్మి మోసపోవద్దని ప్రపంచములోని ముస్లిము లందరికీ హెచ్చరిక చేయుచున్నాను."

నైజాం రేడియో ప్రసంగము నేటి రాత్రి 7-30 గంటలకు బ్రాడ్‌కాస్ట్ చేయబడినది.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21: అఖిల భారత చిత్రకళాసంఘ ప్రధాన కార్యదర్శి వరదా ఉకిల్‌గారు కొత్త తపాలా టిక్కెట్లను ముద్రించటంలో భారతప్రభుత్వమునకు తోడ్పడుటకై బుధవారంనాడు ఇక్కడినుండి వారిక్కడకు వెళ్లిరి.

విశాఖకు భారత నౌకాదళాధిపతిరాక

('ఆంధ్ర పత్రిక' విలేఖరి)

విశాఖపట్టణం, సెప్టెంబరు 23: భారత నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ డల్లియు. ఇ. పారీవారి పత్నీమణితోనూ, కార్యదర్శి సేవారి పెట్రిక్ హేగారితోనూ, కలనల్ దూబీగారితోనూ, నేడిచ్చటికి ఢిల్లీనుండి విమానములో విచ్చేసిరి.

విశాఖపట్టణ స్థానిక నౌకాదళాధిపతి జానవ్వరూప్ కపూర్‌గారు, వారి కార్యదర్శి యస్. జె. దాస్‌గారు, లెఫ్టినెంట్ కమాండర్ కె. కె. ముఖర్జీగారు, డి. యస్. పి. బాలకృష్ణ మీనన్‌గారు వారి వారి బృందము నకు స్వాగతమొసంగిరి. వారికి స్వాగతమొసంగుటకు బహు సుందరముగా నౌకాలంకారములు చేయబడినవి. వందన స్వీకారములైన పిదప అద్భుతమున్న ప్రముఖోద్యోగులందరూ పరిచయము చేయబడిరి.

వందన సమయమున నౌకాదళాధిపతి ఇట్లు ప్రసంగించిరి: భారతీయులు శాంతిని వాంఛించువారైనను యుద్ధప్రమాదము తటస్థించిన యెదుర్కొనుటకు తగిన నౌకాబలమును చేకూర్చుకొనవలసియున్నది. హెచ్. ఐ. ఎమ్. ఎస్. నౌకను ఆహ్వానించుటకు, బహుళ ప్రధాన కార్యనిమగ్నుడయ్యా ప్రధాని పెద్రూబాంబాయికి వచ్చుట యీసత్యమునుగురూ పిలచుచున్నది. కాశ్మీరము, హైదరాబాదు మొదలగు అనేకసమస్యల సమస్యల మధ్యగూడ ప్రధాని బొంబాయికి రాగలుగుట గమనింపదగియున్నది. భారతదేశమునకు సహాయ మొనరించుటకు బ్రిటిష్ ప్రభుత్వమునుండి భారతప్రభుత్వము నౌసేవలను అర్థించియున్నది. భారతప్రభుత్వమునకు శక్తివంచనలేని సేవలొనరించి కృతకృత్యుడవయ్యెదను. త్వరలో భారతదేశము బలయుతమైన నౌకాశాఖను సృష్టించుకొనగలరని నమ్ముచున్నాను. నౌకాసైనికులందరు మీ మీ గ్రామములను, బంధువులను ప్రోత్సహించి ఈ శాఖలోనున్న మహదవకాశములను యెత్తిచూపి నౌకాశాఖను పెంపొందించు కార్యక్రమమునకు సహాయపడవలెను."

తటవాత నౌకాసేవాని 'సల్లేజ' నౌకనధిష్ఠించి, పరిశీలించి అచ్చటి కళాసులతో ముచ్చటించిరి. తదుపరి 'రోహిల్‌ఖండ్' నౌకను పరిశీలించిరి.

నౌకల పరిశీలన పూర్తియైన పిదప నావికోద్యోగుల వసతిగృహములు పరిశీలింపబడినవి. త్వరలో శాశ్వత వసతులను నిర్మింపబోవుచున్నారని, బొంబాయినుండి యిచ్చటికి మార్చబడిన నౌకాసైనికుల శిక్షాకేంద్రము తిరిగి బొంబాయికి మార్చబడుటకు అవకాశమున్నదనీ తెలియుచున్నది. ఈమార్పు నౌకాధిపతి పర్యవేక్షణవల్ల వారికి కలిగిన అభిప్రాయములపై ఆధారపడియుండును. తదుపరి సింధియా నౌకానిర్మాణ కేంద్రము, హార్బరు, 'డాల్ఫిన్ నోస్'ను కూడ దర్శించిరి.

మంత్రివర్గ రహస్యములు-ప్రశ్నలు

స్పీకర్ తీర్పు

చెన్నపట్నం, సెప్టెంబరు 24: మంత్రివర్గ రహస్యములను చర్చింపరాదని నేడు శాసనసభలో స్పీకర్ తీర్పునిచ్చిరి. శాసనసభలో శ్రీనెన్నెలకంటిరాఘవయ్య శ్రీఆత్మకూరి గోవిందాచారియొక్క సత్యాగ్రహి ముద్రణాలయమును 1932 లో ప్రభుత్వము స్వాధీనంచేసికొనిన తర్వాత, వారికిపరిహారమిచ్చు విషయమై ఈ ప్రభుత్వము నూతన నిర్ణయముల నేమైన చేయునా అని అడిగిరి. మంత్రి శ్రీ గోపాలరెడ్డి, ఈ విషయమును క్రిందటి కాంగ్రెసు ప్రభుత్వము అనగా రాజాజీ మంత్రివర్గము నిర్ణయించినదనియు తిరిగి ఆ విషయమై ఈ ప్రభుత్వము పరిశీలించు నవసరము లేదనియు చెప్పిరి.

శ్రీ రాఘవయ్య (రాష్ట్ర) ఆర్థికస్థితి అభివృద్ధి అయినపుడు ఈ విషయమై పునరాలోచన చేయవచ్చునని రాజాజీ వ్రాసెనా లేదా?

మంత్రి. మంత్రివర్గరహస్యముల నిట్లు గౌరవభంగ్యు డడుగరాదు.

స్పీకరు: అవును. మంత్రివర్గ రహస్యములు నడుగరాదు. అట్టి రహస్యము లెచటనుంచి లభించినవో తెలుపవలెను.

శ్రీ విశ్వనాథం:-ఒక సభ్యుడడిగిన ప్రశ్నయొక్క తప్పు ఒప్పులకు అసభ్యుడే బాధ్యుడు. మంత్రిగారికి ఇష్టమున్నచో అవునని లేక కాదని చెప్పరచ్చును కాని ఎదురుప్రశ్న వేయవచ్చునా?

స్పీకర్:-కాని మంత్రివర్గ రహస్యము ఎట్లు లభించినదని మంత్రిగారడుగవచ్చును.

శ్రీ భావ్యం:- పభలో మాత్రము సమాధానము చెప్పుట మంత్రిగారి విధి. ఇట్టి విషయములపై సభ అతల మంత్రిగారు చర్యతీసుకొనవచ్చును.

స్పీకర్:- కాని రహస్యము ఎట్లు బయటకు వచ్చినదని మంత్రిగారడుగవచ్చును.

జనాబ్ మహమ్మద్ ఖాన్:-అసలు మంత్రి గారిచ్చిన సమాధానము "అవును"అన్నట్లు అర్థమిచ్చుచున్నది.

శ్రీ కాళేశ్వరరావు:-మాజీపార్లమెంటరీ కార్యదర్శులు తమ పూర్వస్థానమును దుర్వినియోగపరచ్చునా?

స్పీకర్:- ప్రశ్న లేదు.

పారిశ్రామిక లాభాలలో కార్మికుల భాగం

(1-వ పేజీ తరువాయి)

పడి ఉండదనీ, అనిర్బంధ్యమైనటువంటివన్నీ, అంచనా కట్టుటకు వీలు లేనటువంటివన్నీ, విషయము లెన్నో ఉత్పత్తి హెచ్చుదలకు గాని తగ్గదలకు గాని బాధ్యం కావచ్చునని, అందుచేత ఉత్పత్తికీ, కార్మికులకు లాభములలో ఇవ్వవలసిన వాటాకు, బంధం కల్పించుట సాధ్యము కాదనీ, కమిటీవారు విస్పష్టపరచిరి. కాబట్టి, లాభములలో కార్మికులకు ఇవ్వవలసిన పాలు ఎంత అన్నది స్థిరంగా అన్నిటికీ కలిపి ముందుగానే నిర్ణయించవలసి ఉంటుంది. "నికరలాభం"లో సగపాలు కార్మికులకు ఇచ్చుట యుక్తమని కమిటీవారు సూచించిరి.

ఇకపోతే పరిశ్రమదారులకు కావలసిన లాభముల సంగతి చెల్లించిన మూలధనంలో నూటికి 6 వంతుల చొప్పున ఎంత అవుతుందో లెక్కకట్టి ఆ మొత్తమును ఆదాయంలోంచి ముందుగా మినహాయించవలెను;

ఈ ధనము పరిశ్రమను ఇంకా విస్తరింప జేయుటకూ అభివృద్ధిచేయుటకూ వినియోగించబడును. డిప్రిషియేషను రిజర్వులకూడా ఆదాయంలోంచి మినహాయించవలెను. ఇవన్నీ మినహాయించగా వచ్చిన మొత్తం "నికరపు లాభం" అని నిర్వచించబడినది; ఈ నికరపు లాభంలో పారిశ్రామికులగా కార్మికులూ చేరినగుంపంచుకుంటారు. ఇకపోతే, కార్మికులకు వాటాకు వచ్చినడబ్బును, వారిలో వారికి ఎలా పంపకం చేయవలెను అన్నప్రశ్న వస్తుంది. దీనికి కమిటీవారు సూచించిన పద్ధతి ఏమనగా లాభాలు పంచిఇచ్చేనాటికి మనుషు అంతక్రితం 12 నెలలలోనూ, కార్మికులు పనిచేసిరు ఎంతమంది సంపాదించినదీలెక్క కట్టవలెను. ఈ కూలీ దామాషాన, కార్మికులకు లాభములను పంచి ఇవ్వవలెను; ఈ పద్ధతివలన, తరుచుగా పని ఎగ్గొడుతూ ఉంటే కార్మికులకు తక్కువ డబ్బూ, సక్రమంగా పనిలోకి వచ్చేవారికి ఎక్కువ డబ్బూ ముట్టగలదు. ఈ విధంగా కార్మికునికి వచ్చేలాభం అతని అసలు వేతనంలో నాలుగోవంతుకన్న ఎక్కువఉంటే ఆ అధిక మొత్తమును అతని అక్కౌంటులో ఏదో ఒక పద్దుకింద నిలువ ఉంచవలెనేగాని డబ్బునంతా చెల్లించివేయకూడదు. కార్మికులవచ్చే లాభములమీద ఆదాయపు పన్ను విధించవలెనా లేదా అన్న విషయమును ప్రభుత్వమువారే నిర్ణయించవలెనని కమిటీవారుఅభిప్రాయపడిరి. ప్రతి పారిశ్రామిక సంస్థ విడివిడిగా లాభములను మదింపుచేసి కార్మికులకు భాగాలు పంచియివ్వడం మొదలుపెట్టినట్లయితే, అదే తమలోనే కార్మికులలో అశాంతికి దారితీయగలదు; ఎందుచేతననగా పారిశ్రామిక సంస్థలు అన్నీ సమానంగా లాభాలు తీయవు; అందుచేత ఒకే రకమైన పరిశ్రమలో పనిచేయుచున్నప్పటికీ, సంస్థలు భిన్నమవ్వడంచేత, కొందరు కార్మికులకు మాత్రమే లాభాలు మరికొందరుకార్మికులకు తక్కువలాభాలు ముట్టుచూ ఉండగలవు. ఇది చాలా ప్రమాదకరమైన పరిస్థితి. మిగతా పరిశ్రమల మాట ఏమైనప్పటికీ ముఖ్యంగా వస

సమితి కార్యక్రమానికి నిరోధం లేకుండా కృషి చేయవలెను

అమెరికా విదేశవిధానమును తెలుపుచూ పారిస్‌సమావేశంలో జార్జి మార్షల్ హెచ్చరిక

పారిస్, సెప్టెంబరు 23 : ఐక్యరాజ్యసమితిలో ఒకచిన్న మైనారిటీవర్గం పదేపదే సమితి కార్యక్రమమునకు అడ్డం వస్తున్నదని, సిద్ధాంతములకు సంబంధించినంత వరకూ అమెరికా ఏమాత్రమూ సంధివ్వదలచుకోలేదనీ అమెరికన్ విదేశాంగమంత్రి జార్జి మార్షల్ నేటి సమావేశంలో, సాధారణ చర్చలు ప్రారంభమైనప్పుడు ప్రకటించెను.

పోలిష్ విదేశాంగ మంత్రి మోజెల్యూస్కీ పశ్చిమ రాజ్యాల పై తిరిగి దెబ్బ తీస్తూ "బెర్లిన్‌నే కాక, జర్మనీ నంతనూ విచ్ఛేదం చేయవలెనని పశ్చిమ రాజ్యాలు చూస్తున్నవి. ప్రపంచ శాంతినే విచ్ఛేదం చేయవలెనని వారు చూస్తున్నారు." అని గట్టిగా ఆరోపించెను.

ప్రపంచ శాంతిని రక్షించుటకు అంతర్విభేదములను మరచి పోవలెనని, ఫిలిప్పైన్సు, సిరియా ప్రతినిధులు అగ్ర రాజ్యముల నుద్బోధిస్తూ మాట్లాడిరి.

జార్జిమార్షల్ ఇట్లన్నాడు "శాంతిని భంగం చేయవలెనని అమెరికా ఉద్దేశ్యంకాదు కాని సిద్ధాంతముల మీద మాత్రం మేము రాజీకి రాదలచుకోలేదు. చాలా దేశాలు ప్రపంచ క్షేమమును కాపాడ ప్రయత్నించుచున్నా, కొన్ని దేశాలు మాత్రం అందుకు అడ్డుపుల్లలు వేస్తున్నవి. ఈ అడ్డుపుల్లలు ఎక్కువ కాకుండా చూడటం, అందరూ ఒకరాజీకి వచ్చేటట్లు చూడటం మన విధి"

"గ్రీకు, అంతర్జాతీయ ఏటం శక్తినిర్యహణం మున్నగు విషయాల పై ఐక్యరాజ్య సమితిచేసే పరిష్కార ప్రయత్నాలకు ఎవ్వరూ సహాయ పడక పోవటమును" జార్జిమార్షల్ తీవ్రంగా ఖండించెను.

ఐక్యరాజ్య సమితి ముందు ఉన్నకొన్ని ప్రధాన సమస్యలపై అమెరికన్ వైఖరిని వెల్లడిస్తూజార్జిమార్షల్ ఈవిధంగా అన్నాడు.

(1) పాలస్తీనాను నిరాయుధం చేయవలెను. ఇతర దేశాలలో ఉన్న రక్షణారులను పాలస్తీనాకు పంపాలి. యూదు, అరబ్‌లకు అర్థిత సహాయం చేయాలి. ఇస్రాయిల్‌నూ, ట్రాన్స్ జార్డన్‌ను సమితి సభ్యులుగా చేర్చుకోవలెను.

(2) సమితిలో సభ్యత్వంతో ఐక్యకొరియా నిర్మాణం చేయవలెను.

(3) గ్రీసు రాజకీయాలలో ఇరుగు పొరుగు రాజ్యాలు బలవంతంగా అక్రమంగా జోక్యం చేసికోరాదు.

(4) ఇండోనీషియా ప్రజలకు స్వాతంత్ర్య ప్రదానం; డచ్చివారికీ, ఇండోనీషియనులకు మధ్య సహకారం విచ్ఛిన్నం కానూడదు.

(5) అత్యంత ప్రాయకరంగా పరిణమించగల కాశ్మీర్ సమస్యపై ఇండియా, పాకిస్థాన్‌లకు రాజీ కుదిర్చే ప్రయత్నాలను విరమించరాదు.

(6) ఏటంశక్తిపై అంతర్జాతీయ అధికారం ఉండాలి దేశరక్షణకు ఏదేశమూ ఏటం ఆయుధాల నుపయోగించరాదు.

(7) రాజకీయంగా దేశాలకు, రాజీకుదురుతూ ఉన్నట్లయితే, పరిస్థితుల ననుసరించి దేశముల ఆయుధములను, సైన్యములను క్రమంగా తగ్గించి వేయవలెను.

(8) ఇంతవరకూ మాత్రవిరద్ధంగా సమితి సభ్యత్వ మివ్వబడని దేశాలను సభ్యులుగా చేర్చుకోవలెను.

(9) ఐక్యరాజ్య "అల్పసమితిని" సోవియెట్ రష్యా నిరసించినదనీ- దానిని పునరద్ధరించవలెను సమితివారు ఐక్యరాజ్య రక్షక భటదళము నొకదానిని ప్రత్యేకముగా సృష్టించవలెను.

బెర్లిన్‌కు విమానమార్గాన ఆహారమును సరఫరా చేయుటను, జర్మనీపై పశ్చిమ రాజ్యములు జరిపిన లండన్ సమావేశమును, గ్రీసులో అమెరికా జోక్యమును, బ్రిటిష్ సైన్య సహాయమును పోలిష్ ప్రతినిధి మోజెల్యూస్కీ ఖండిస్తూ, జార్జి మార్షల్ తర్వాత లేచి ఉపన్యసించెను.

బెర్లిన్ సమస్యపై ఐక్యరాజ్య సమితికి హక్కులేదని, అది పరిష్కరించవలసిన బాధ్యత అగ్రరాజ్య విదేశాంగ మంత్రులదనీ, జర్మనీలో పశ్చిమ జర్మనీని ప్రత్యేకంగా ఏర్పరిస్తే చాల ప్రమాద సమస్యలుత్పన్నమౌతాయనీ, పోలిష్ ప్రతినిధి హెచ్చరించెను

ఇస్రాయిల్‌కు సమితిలో సభ్యత్వ మివ్వరాదని కూడ అతడు సమర్థించెను.

"సమితినుండి రష్యా తప్పుకోవచ్చు"

సారధ్య సంఘంలో విషిన్‌స్కీ సూచన

పారిసు, సెప్టెంబరు 22 : ఐక్యరాజ్య సమితి సారధ్యసంఘాల సమావేశం జరుగుచున్నప్పుడు, నేడు సోవియట్ ప్రతినిధి విషిన్‌స్కీ రష్యా సమితినుండి తప్పుకొనిన తప్పుకోవచ్చునని ఒక సూచన చేసెను.

"సమితి ప్రణాళికకు కట్టుబడి వుండే ఉద్దేశ్యము కొన్ని రాజ్యములకు లేనట్లే కనబడుచున్నది. ఈ రాజ్యములకు కావలసినది, అనైక్య రాజ్యసమితిగాని, ఐక్య రాజ్యసమితి కాదు. కొందరు ప్రతినిధుల ధోరణిని కార్యకలాపములను బట్టి తప్పని సరిగ ఈ నిర్ణయమునకే రావలసివచ్చుచున్నది." అని కూడ విషిన్‌స్కీ అనెను.

ఐక్యరాజ్యసమితిలో సోవియెట్ రష్యా సర్వదా పథ్యత్వమును కలిగివుండక పోవచ్చునని కూడా రష్యన్ ప్రతినిధి జాగ్రతగా సూచనప్రాయముగా చెప్పుట కూడ జరిగినది. సమితినుండి రష్యనులను తరిమివేయుటకు రహస్యముగ ప్రయత్నములు జరుగుచున్నట్లు తోచుచున్నదని విషిన్‌స్కీ అభిప్రాయపడెను.

"సమితిలో సభ్యులుగా వున్నంతకాలము సోవియెట్ రష్యా, సమితిని జయప్రదము చేయుటకు, దాని విచ్ఛిత్తికి విధిగా ఏర్పడు వివిధ సమస్యలనుండి ప్రపంచమును కాపాడుటకు ప్రయత్నించుచునే వుండును." అ. యు. ప్రెస్

షాంటుంగ్ రాజధానిపై కమ్యూనిస్టుల ముట్టడి

చైనాప్రభుత్వ విమానబలాల ప్రయోగం

నాన్‌కింగ్, సెప్టెంబర్ 23 షాంటుంగ్ రాష్ట్ర రాజధాని సినాన్ నగరంపై 80 వేలమంది కమ్యూనిస్టులు విజృంభించి సింహద్వారాలను బద్దలు గొట్టప్రయత్నిస్తున్నారని ఈ వేళ ప్రభుత్వ సైనికోద్యోగి ప్రకటించెను. పట్టణం చుట్టూ 7 స్థానాలు ఇంకా ప్రభుత్వసేనల చేతిలోనే వున్నవి. వారి చేతిలోనేవున్న విమానాశ్రయం కమ్యూనిస్టులచే నిరుపయోగం చేయబడినది. ప్రభుత్వసేనల తోడ్పాటుకై అదనపు సైన్యాలు తరలి వెళ్ళినవని ప్రెసిడెంట్ చాంగ్ కైషేక్ ఈ వేళ తెలియజేసెను.

డీసినాన్ నగరంకొరకు 7 రోజులనుండి భీకరయుద్ధం జరుగుతున్నది. నగరపు ఆఖరి రక్షణగా ఒక్కకందకంమాత్రమే మిగిలి వున్నది. ప్రభుత్వసేనలు తుది ప్రయత్నంగా ఈవేళ విమానాలనుకూడా ఉపయోగిస్తున్నవి. 20 సం॥ల నుండీ జరుగుతున్న అంతర్యుద్ధంలో ఇంత పెద్దపోరాటం ఎన్నడూ జరగలేదని ప్రభుత్వసేనానులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికి 14 వేల మంది కమ్యూనిస్టులు నష్టమయివుంటారని ప్రభుత్వపక్షవర్గాలు అంచనా వేసుకుంటున్నారు.

షంటుంగ్ రాయను చైనాతో కలుపుతూవున్న పీకింగ్-ముక్డెన్ రైలుమార్గంమీద గల కీలకపట్టణం చాంగ్‌లీకూడా ఈ వారంలో కమ్యూనిస్టుల వశమైనది.

సయాంకు చైనాసేనల వెళ్లలేదు

అధికార ప్రకటన

నాన్‌కింగ్, సెప్టెంబర్ 23 చైనా సైనికదళ మొకటి సయాంలో ప్రవేశించి సయాం స్వాతంత్ర్యానికి ప్రమాదం కలిగిస్తున్నదని నిన్న బాంకాక్ పత్రికలలో ప్రకటింపబడిన వార్త నిరాధారమని చైనా విదేశాంగశాఖలో ఉద్యోగి ఒకరు ఈ వేళ ప్రకటించెను. చైనా, సయాములు సరిహద్దు దేశాలే కావు కనుక ఇది అసాధ్యమనీ, చైనా సైన్యాలేవీ విదేశాలలో లేవనీ అతడు వివరించెను.

రష్యాకు మంచూరియా రేవు దత్తత

నాన్కింగ్, సెప్టెంబరు 23: మంచూరియా రేవుపట్టణం డాయ్‌రెన్ పట్టణాన్ని రష్యాకు అప్పగిస్తూ ప్రెసిడెంట్ రూజ్వెల్ట్, మార్షల్ స్టాలిన్‌లు చేసుకున్న యాల్టా ఒడంబడిక చైనాకు తెలియకుండానే జరిగిందని చైనా ప్రచారణ మంత్రి హాలింగ్టన్ టాంగ్ ఈ వేళ ఒక ప్రకటన చేసెను యాల్టా ఒడంబడికకు చాలా పూర్వమే రూజ్వెల్ట్, స్టాలిన్‌లు డాయ్‌రెన్ భవిష్యత్తునుగూర్చించి కెయిరోలో మార్షల్ చాంగ్ కైషేక్‌తో సంప్రదింపులు జరిపినారనీ, అప్పుడు రూజ్వెల్ట్ ఆరేవును యుద్ధానంతరం అంతర్జాతీయ రేవుగా మార్చుమని ప్రతిపాదించగా, చైనా ఆధిపత్యానికి భంగంలేని పద్ధతిలో అంగీకరిస్తానని చాంగ్ తెలియచేసినట. కాని తరువాత చాంగ్‌కు తెలియకుండానే రేవును రష్యాకు స్వాధీన పరచటం జరిగినదని టాంగ్ అన్నాడు.

హాంకాంగ్ అగ్ని ప్రమాదం: 135 మంది దుర్మరణం

హాంకాంగ్, సెప్టెంబరు 23 హాంకాంగ్ రేవుకు పక్కనేఉన్న ఒక గిడ్డంగి నిన్న తగలపడి పోవటంవల్ల ఆ భవనంపై అంతస్తులలో నివసిస్తున్న 300 మంది చైనీయులలో చాలామంది దుర్మరణం పాలయిరి. ఇప్పటికి 135 కాలిపోయిన శరీరాలు దైటకు తీసుకుని రాబడినవి. ఆస్పత్రిలో గాయపడినవారు అనేకులు ఉన్నారు. చనిపోయినవారిలో అధిక సంఖ్యాకులు స్త్రీలు, బిడ్డలు. భవనంకింది అంతస్తులో నిలువచేయబడిన రబ్బరు, పెట్రోలు, పిల్మలలో పేలుడు జరుగుటచే ఈ ప్రమాదం సంభవించినది.

బెర్నాడోట్ ప్రతిపాదనకు ఇజ్రాయెల్ నిరాకరణ

టెల్‌ఎవీవ్, సెప్టెంబర్ 23 పాలస్తీనా సమస్యా పరిష్కారానికై కౌంట్ బెర్నాడోట్ మరణానికి ముందు సమర్పించిన నివేదికపై ఇజ్రాయెల్ ప్రభుత్వోద్యోగి ఒకరు ఈవేళ వ్యాఖ్యానిస్తూ, నెగెవ్, లిడ్డా మొదలైన ప్రాంతాలను ఇజ్రాయెల్‌నుండి వేరుచేయాలన్న ప్రతిపాదనలను విమర్శించెను.

"1947 నవంబర్ 29 న నేడిన పాలస్తీనా విభజనపై చేయబడిన నిర్ణయం చెల్లుబాటు కాగలదని ఇజ్రాయెల్ ప్రభుత్వం గుర్తించినప్పటికీ ప్రస్తుత పరిస్థితుల ననుసరించి అందులో కొన్ని మార్పులు చేయవలసి ఉన్నది దక్షిణ పాలస్తీనాలోని నెగెవ్‌ను ఇజ్రాయెల్ నుండి తొలగించవలెనని బెర్నాడోట్ చేసిన సూచనకు ఇజ్రాయెల్ ప్రభుత్వం అంగీకరించదు కెరూసలెం యూదు జాతీయ జీవనంలో తన చెనుకటి స్థానాన్నే అలంకరిస్తూ ఇజ్రాయెల్‌లోనే ఉండవలెను. లిడ్డా విమానాశ్రయమును అంతర్జాతీయముగా చేయవలెనని బెర్నాడోట్ ప్రతిపాదించెను. కాని కెరూసలెంను ఇజ్రాయెల్‌లో కలిపే భూభాగంమీద ఉన్న లిడ్డాను అవినంగా మార్చ వీలులేదు. హైఫారేవు ఇజ్రాయెల్‌లోనే ఉండవలెను. అక్కడ పెట్రోలును శుద్ధపరిచే యంత్రశాలల్లో ఇతర దేశాలకు ఇవ్వబడిన సౌకర్యాలు అవినంగానే ఉండగలవు." అని అతడు ప్రకటించెను.

'బెర్నాడోట్ హంతకుల ఆచూకీని తెలియజేస్తే 5 వేల పౌండ్లు బహుమతి ఇస్తానని ఇజ్రాయెల్ ప్రధాని బెన్‌గురియన్ ప్రకటించెను. యూదు దౌర్జన్య సంస్థ 'స్టెర్న్‌గ్యాంగ్'పై చర్యలు తీసుకొన్నందుకు చంపులామని బెదరిస్తూ ఆకాశరామన్న ఉత్తరాలు ఇజ్రాయెల్ మంత్రులందరికీ అందినవి

పాకిస్థాన్ గవర్నర్ జనరల్ పదవి—

వదంతుల ఖండన

కరాచీ, సెప్టెంబరు 22 పాకిస్థాన్ గవర్నర్-జనరల్‌గా ఆగాఖాన్ నూచింపబడినాడను వార్త నిరాధారమని పాకిస్థాన్ ప్రభుత్వంలోని ఒక అధికారి నేడు తెలిపెను

కమ్యూనిస్టుల నెదుర్కొనుటకు 10 వేల రిపబ్లికను సైనికులు

బటేవియా, సెప్టెం 23 తూర్పు జావాలో మదియున్ రాష్ట్రాన్ని ఆక్రమించుకున్న కమ్యూనిస్టు విప్లవకారులపైకి పబ్లిక్ ప్రభుత్వసైన్యములు 3 దళాలుగా విజృంభించి వారిని మదియున్‌కు 12½ మైళ్ళ దూరమువరకు నెట్టుకుని పోయినవని రిపబ్లిక్ వార్తాసంస్థ ఆంతరం ప్రకటిస్తున్నది. మదియున్ త్వరలోనే ఆక్రమించుకోగలమన్న విశ్వాసాన్ని జోగ్జకర్తా పైని కాధికారులు వెల్లడించిరి. రిపబ్లిక్ సైన్యమునుండి చీలిపోయినవారు దాదాపు 4 వేలమంది మాత్రమే కమ్యూనిస్టులకు ఉన్నారనీ, రిపబ్లిక్ ప్రభుత్వమువారిపైకి 10 వేల సైన్యాన్ని పంపివదని తెలుస్తున్నది

మదియున్‌కు దక్షిణదిశగా 60 మైళ్లలో ఉన్న కోస్తాపట్టణం పాజితా రిపబ్లికన్లచే ఆక్రమించబడినట్లు రిపబ్లిక్ వార్తాసంస్థ తెలుపుతున్నది. ఇది కమ్యూనిస్టుల స్థానాల్లో ఒకటి. మదియున్ రాష్ట్రంలో పొంగొరొగోకు 4 మైళ్ల దూరంలో ఉన్న జేటిస్ పట్టణంలో రిపబ్లికన్ అధిమానులే యెనురు తిరిగి కమ్యూనిస్టులను అరెస్టు చేసిరి. మదియున్‌కు తూర్పుగా 25 మైళ్ల దూరాన ఉన్న న్గాన్‌జుక్ అనే రైల్వే కేంద్రంమీద కమ్యూనిస్టులు చేయబోయేదాడికి ముందే రిపబ్లికన్ సేనలు అందులో ప్రవేశించి కమ్యూనిస్టు అభిమానులైన స్థానిక సోషలిస్టులను నిరాయుధులుగా చేసినవి.

రిపబ్లిక్ ప్రభుత్వం తూర్పు జావాను ప్రమాద ప్రాంతంగా నిర్ణయించినది. అక్కడ సైనికపాలన ప్రకటించబడినది ఇండోనీషియా రిపబ్లిక్ అధ్యక్షుడు డా॥ సుకర్నో, ప్రధాని హట్టా సర్వసేనాని సుదీర్మన్‌తో చర్చలు జరిపి

కమ్యూనిస్టు సన్నాహాలు

ఇండోనీషియాలో గల కమ్యూనిస్టులందరూ త్రిగాడులను కాచుకుని యెదురుదాడులను జరపవలసినదని మదియున్ కమ్యూనిస్టు ప్రభుత్వ రేడియో తన అనుచరులందరిని హెచ్చరించినది. మదియున్ రాష్ట్రంలో మార్షల్ లా ప్రకటించబడినది తూర్పున మదియున్ రాష్ట్రమేకాక పశ్చిమంగా మగెటాన్‌లో కొంతభాగము, దక్షిణాన పొంగొరొగోలో కొంతభాగము కమ్యూనిస్టులకింద ఉన్నది.

మదియున్‌కు తూర్పుగా ఉన్న మాపోస్తి విమానాశ్రయ ఆక్రమణకు కమ్యూనిస్టులు దాడిచేయుదురు.

ఇదిలకు రిపబ్లిక్ ప్రధానిగా ఉండి ఇప్పుడు కమ్యూనిస్టు ప్రభుత్వ ప్రధానిగా ఉన్న డా॥ మరీముద్దిన్ ఈవేళరాత్రి రేడియోలో రిపబ్లిక్ ప్రభుత్వమును విమర్శిస్తూ ఒకప్రకటన చేసెను.

"సైనిక వ్యవహారాల్లో డచ్చివారితో సహకరించవలెనని, ఇండోనీషియా సమాఖ్య నిర్మాణానికి ప్రయత్నించేవారు ఆశించటం పగటి కలలను కనటమే. ప్రజలందరూ రిపబ్లిక్‌కు గల విదేశ సంబంధాలను పెంచవలెనని కోరుతుండగా హట్టాప్రభుత్వము ప్రస్తుత సంబంధాలనే ఉంచి దేశానికి ఎంతో లాభకారిగా గస్వాతో ప్రతిపాదించబడిన ఒడంబడికను తోసివేసినది ప్రజలకు రిపబ్లిక్ ప్రభుత్వమునకూ గల పెద్ద ప్రతిబంధకం, భూమిని ప్రజలకు పంచి పెట్టటమంటే హట్టాకు గల అయిష్టతే"

బర్మా అంతర్యుద్ధం

రంగూన్, సెప్టెంబరు 23 రంగూన్-మాండలే రైలుమార్గంమీదనున్న కొంగూ దగ్గర జరిగిన సంఘర్షణలో నలుగురు కమ్యూనిస్టు నాయకులు, 36 గురు అనుచరులు మరణించిరని నేటిరాత్రి బర్మా ప్రభుత్వ ప్రకటన తెలియజేస్తున్నది. రంగూన్ పరిసరాల్లోఉన్న ఇన్‌సైన్ దగ్గరా, ఐరావతి డెల్టాలోఉన్న హోంజాడా జిల్లాలోనూ, అరకాన్‌లోనూ పెద్ద సంఘర్షణలు జరిగినవి. అరకాన్ సంఘర్షణలో 100 మంది కమ్యూనిస్టులు మరణించినట్లు తెలుస్తున్నది.

ప్రోం ఆక్రమణతో బర్మాలో యుద్ధం ఒక లెక్క ప్రకారం జరగటం లేదు రంగూన్ నుండి ఎగువకు జలశీగెలు మార్గాలు ప్రభుత్వం చేతిలోనే ఉన్నవి దేశమంతటా చెదురుమదురుగా ప్రతి లోజా సంఘర్షణలు జరుగుతున్నవి. కమ్యూనిస్టులు అడవుల్లో దాక్కుంటూ గోరిల్లా యుద్ధాలను ప్రారంభించారు.

బర్మాప్రభుత్వం కమ్యూనిస్టు అభిమానే మానన్న ఉద్దేశంతో బ్రిటిష్ ప్రభుత్వం బర్మాపట్ల చాల ఉదాసీనంగా ఉంటున్నదనీ, అదితగదనీ,బర్మాలోని ఇంగ్లీషుభాషా పత్రిక 'బర్మన్' ఈ వేళ విమర్శించినది.

మోలటోవ్ ఇప్పటిలో పారిస్ రాడట

పారిస్, సెప్టెం 22 సోవియెట్ విదేశ మంత్రి మోలటోవ్ ప్రస్తుతానికి పారిస్ రాడని ఒక సోవియెట్ ప్రతినిధి తెలియజేయుచున్నాడు. ఆండ్రీ గ్రోమికో మాత్రము ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశమునకు ఉత్తరోత్తరా హాజరుకాగలడట.

సంస్థానవిభజనకు భారత ప్రభుత్వవైముఖ్యము

[ఆంధ్రపత్రిక విలేఖరి]

బొంబాయి, సెప్టెంబరు 24 హైదరాబాదు సంస్థానమును భౌగోళికముగ విభజించుట మొదలగు తీవ్రమయిన మార్పులు చేయుటకు ప్రస్తుతము భారత ప్రభుత్వము విముఖముగ నున్నదని విశ్వసనీయవర్గముల ద్వారా తెలియవచ్చినది. సంస్థానమును భాషా ప్రయుక్తముగా విభజింపవలెనని సంస్థాన కాంగ్రెస్ కోరినదని నెహ్రూ, పటేల్ గార్లిద్దరు కూడ శాంతి భద్రతలు నెలకొల్పుట, ఆర్థిక స్థితి చక్కదిద్దుట మొదలగు సమస్యలు ముఖ్యముగ నున్న ఈ తరుణంలో అట్టి ప్రతిపాదనను అంగీకరించుట సాధ్యము కాదని వి. పి. మీనన్ ద్వారా తెలిపిరని తెలిసినది. అంతేకాక భాషా ప్రయుక్త విభజన సూత్రమును ఆమోదించు విషయమై భారత ప్రభుత్వము ధారా విచారణ సంఘ నివేదిక కొరకై వేచియున్న తరుణంలో ముందు సంస్థానములో ఈ సూత్రమును అమలుజరుపరాదని కూడా భారతప్రభుత్వము అభిప్రాయపడుచున్నదట.

పోతే, సంస్థాన కాంగ్రెసు, సంస్థానములోని పలువురు హిందువులు రజాకార్ల మూలమున మరణించిన, అంగవైకల్యము చెందినవారి కుటుంబములకు లాంఛనముగనైనను పరిహారమివ్వవలెనని గట్టిగా భావించుచున్నట్లు తెలిసినది. మరికొందరు, అపహృత స్త్రీ పురుషులను, బలవంతముగా మతం మార్చుకొనవలసివచ్చిన వారిని తిరిగి యథాస్థితికి తేవలెనని సూచించిరట. ఈవిషయములు నవాబుకు తెలియచేయబడెనని, భారతప్రభుత్వము, మిలిటరీ గవర్నరు సూచించిన సమంజసమైన ప్రతిపాదన లన్నింటికి సమ్మతించెనని తెలియుచున్నది.

బొంబాయి-చెన్నపట్నంలమధ్య రైళ్ల సరాసరి ప్రయాణం వచ్చేవారం ప్రారంభం కావచ్చునని తెలిసినది. పూనా, షోలాపూరు, భాంజేష్ బిజాపూర్‌లలో ఉన్న హైదరాబాద్ కాంటీకులు స్వస్థములకు వెళ్ళిపోవుచున్నారు.

మద్యనిషేధ కార్యక్రమం

400 మంది ప్రచారకుల నియామకము

మదరాసు, సెప్టెం 24 మదరాసు ప్రభుత్వంవారు అక్టోబరు 2వ తేదీనుండి మద్యనిషేధం మదరాసు నగరంలోను, మరి 8 జిల్లాలలోను అమలు జరిపి, రాష్ట్రంలో ఎక్కడా గ్రామదుకాణములేకుండా చేసే కార్యక్రమం నిర్ణయించి

ఆ నాడు మదరాసు స్టేడియంలో సభయందు ప్రధాని ఉపన్యసించును. వారును మంత్రి ఎ. బి. షెట్టిగారును నగరం కార్యక్రమంలో పాల్గొందురు అన్ని డివిజనులందు కార్పొరేషనువారు సభలు ఏర్పాటు చేయుచున్నారు. నగరంలో 80 కల్లుదుకాణాలు గలవు. వాటిలో సగంవాటియందు టీ ఉచితంగా యిస్తారు. అందుకు చెరి రూ 50 చొ॥న ఖర్చు నిర్ణయించిరి

విశాఖపట్నం జిల్లాలో బి. గోపాల రెడ్డిగారు మద్య నిషేధ కార్యక్రమం ప్రారంభింతురు.

కృష్ణ జిల్లాలో కూర్మయ్యగారు, ప. గోదావరిలో చంద్రమౌళిగారు, తూర్పు గోదావరిలో కళా వెంకట్రావు గారు, హెచ్. సీతారామరెడ్డిగార్లు ప్రచారం చేయుదురు. అవివాశలింగంగారు చిన్నచెల్లి, మాధవమీనను రామ్నాడు, రాజను ద. ఆర్కాడు, భక్తవత్సలం - చంగల్పటు జిల్లాలందు ప్రచారం చేతురు.

ఇందునిమిత్తమయి శాసనసభ యీనెల 28 లేక 29 తేదీలలో ముగిసి, తిరిగి అక్టోబరు 15 తరువాత సమావేశం కాగలదు.

తాలూకాకొక ప్రొహిబిషను ప్రోపగాండిస్టు చొ॥న సుమారు 400 మందిని నెలకు రూ 70 జీతం, ప్రయాణపు ఖర్చులతో నియమింతురు కాంగ్రెసులోను సంఘ సంస్కారిమునందు పనిచేసిన అనుభవజ్ఞులను, మద్యనిషేధపు మంత్రిగారే యితరులతో సంప్రతించి, యీ ఉద్యోగాలకు యెంచి నియమింతురు.

త్రాసకు మానిన వారికి కాలయాపనకు కాలక్షేపాలు, యితర వ్యస్తులు, గృహ పరిశ్రమలు కల్పించు కార్యక్రమము సూచకాశాఖవారు నిర్వహింతురు.

హత్య సాక్ష్యం మరుగుపరచిన కేసు

హైకోర్టులో ముద్దాయిల విడుదల

చెన్నపట్నం, సెప్టెంబరు 23 గుంటూరు జిల్లా గుదమారు గ్రామంలో 18-9-47 వ తేదిని హుసేన్ మియా అను వానిని హత్యచేసినారని కురుబకాడప్ప అల్లాబక్ష్ అర్జీ చేయబడిరి బెల్లారిజిల్లా సెషన్సు జడ్జి వారిమీద హత్యాసేరము ఋజువగుటకు తగు సాక్ష్యాధారములు లేకపోయెననియు హత్య జరిగిన సాక్ష్యాధారములను మరుగుపరిచినారనే సేరము క్రిందమాత్రం ముద్దాయిలు అపరాధులుగా నెంచి ఐ.పి.సి. సెక్షను 201 అనుసరించి నాలుగేండ్ల కఠినశిక్ష విధించియుండెను ఈ తర్వుమీద గ్రామపక్షమున ముద్దాయిల తరఫున హైకోర్టులో అపీళ్లు దాఖలుచేయబడెను. వ్యా॥ గోవింద మీనన్ వ్యా॥ హార్విల్ గార్లు కేసునువిని, గ్రామఅపీలు నిరాకరిస్తూ, ముద్దాయిలను విడుదలచేయ ఉత్తర్వుచేసిరి.

శ్రీ వి. యల్. ఎరిరాజ్ గారు గ్రామపక్షమున, శ్రీ వి. టి. రంగస్వామిఅయ్యంగార్ శ్రీ పి ఆర్. రామచంద్రరావుగార్లు ముద్దాయిలతరఫున వాదించిరి.

వానరవిక్రయంవల్ల డాలర్లఆర్జన

లక్నో, సెప్టెంబరు 23 భారతదేశమునకు అమెరికా డాలర్లను ఆర్జించిపెట్టుటలో వానరములు సహితము ఉడతాభక్తిని సాయపడుచున్నవి. ఆహారపదార్థములను, యంత్రసాధనములను వారి దగ్గర పెంటనే ఖరీదు చేసుకొనవలసిన అవసరమున్నది. గనుక వాటి సహాయమును మనము కొనియుండక తప్పదు.

ఒక్క లక్నోనుండియే వందలకొలది కోతులు అమెరికాకు పంపబడుచున్నవి. వీటిని యెగుమతి చేయుచున్న ఒకకంపెనీ అధికారి, అమెరికాలో కోతుల విక్రయమునకు చాలా అవకాశమున్నదనీ, కాని, ఆరోగ్యయత్నముగా నున్న జంతువులను మాత్రమే వారు తెప్పించుకొందురనీ తెలియజేయుచున్నాడు.





అమెరికన్ మోడల్ రివాల్వర్ ఉచితము

ఈ రివాల్వర్లు అందమైనవి. పొడవు 9 అంగుళము. 15 కొస్తుంది. అవరైన అమెరికన్ వాటితో పరిమాణగలంపు. ఆటోమేటిక్ రివాల్వింగు డిమ్మ్ అమర్చబడినది. ఫ్రీ బోర్డుగం 6 మంది 50 గుండ్లువరకు గలవి. ధ్వంగలు, రాళ్ళిలు, హుతుక మృగములనుండి రక్షణకు, వీటిలో వాడదగినంతగల నమ్మదగిన ప్రేమము.

తరగతి:-6 గుండ్ల 'డయల్' మోడల్సు
నెం. 2222 రు. 6-8-0.
నెం. 3333 (క్రొత్తమోడలు) రు. 7-13-0.
నెం. 4444 (ప్రత్యేకరకము) రు. 8-12-0
నెం. 9999 (ప్రత్యేకముగా వెండిపూత పూయబడినది) రు. 12-8-0. 50 గుండ్ల రివాల్వరు. రు. 13-8.
అదనపు గుండ్లు 4 రకములు రు. 5 శేషుతో తోడ్పాటు రు. 5, ఆర్డరుతోటంగు అయితే ఐదు 1-8 రు. 1-4
ఉచితము:-పై అన్నిరకముల రివాల్వరులలో మీ మోడలైనా అర్థరు చేసినవో, ఒక 50 గుండ్ల రివాల్వరు, ఉచితముగా నివ్వబడును.

UNITED TRADERS

కుష్ఠు బొల్లి

వగైరా మేహమచ్చలు, పెగ, సవాయివ్యాధులకు, గ్యారంటీచికిత్స. క్యాటలాగుఉచితం. జి.వి. రెడ్డి, ప్రొప్రయిటరు. బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥గోదావరి జిల్లా.

రాళ్లు అమర్చిన రిస్టువాచి రు 20/-

స్విస్‌మేడ్. వరిగా పైచూపును. ప్రతిటి 3 ఏళ్ల గ్యారంటీ. గుండ్రం లేక చతురం క్రోమియంకేసు రు. 20/8. మేలిరకం రు. 25/-. బల్లవరుస ఆకారం క్రోమియంకేసు రు. 30/-. రోల్డ్‌గోల్డ్ (10 సం. గ్యారంటీ) రు. 55/-. 15 రాళ్ల క్రోమేసు రు. 38/-. 15 రాళ్ల రోల్డ్‌గోల్డ్ రు 75/. రెక్టాంగ్యులర్. వంపుగలది లేక టాను ఆకారము క్రోమియం కేసు రు. 42/-. మేలిరకం రు. 45/. రోల్డ్‌గోల్డ్ (10 సం. గ్యారంటీ) రు. 60/. రోల్డ్‌గోల్డ్ 15 రాళ్ల రు. 30/. అలారం పైపీసు: దర రు. 18/-. రు. 22/. పెద్దసైజు రు. 25/-. పోస్టేజి ఉచితము.
ఏరెండు కొనువారికైనా పోస్టేజి ఉచితము

H. DAVID & CO.,
Post Box No. 11424, CALCUTTA

నెరసిన వెంట్రుకల ఔషధము

రంగు పూయనక్కరలేదు. ఆయుర్వేదచికిత్సా తైలము; రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు వన్నెను విచ్చును. గుణం కానిచో, రజనీవాపసు చేయబడును. తెలుపు కొంచెమైయుండిన రూ2.8.0; మధ్యరకమైయుండిన రూ 3.8.0. పూర్తిగాయుండిన 5.0.0.

గమనింపు:— ఇది మెదడుకు కంటికి మంచి పోషణ నిచ్చు ఔషధము.

Bharat Kalyan Aushadhalaya
P. O. Raniganj (Burdwan)

భారతసేనలు హైదరాబాద్ వెళ్లిన తరువాతముతీసిన చాయాచిత్రము. మధ్య కే. ఎమ్. మున్షీ వారికి కుడివైపున స్వామి రామానందతీర్థ, ఎడమవైపున మేజర్ జనరల్ చౌదరి కలరు.

ఔరంగాబాద్ విమానాశ్రయమును వశపరచుకొనిన వెంటనే మేజర్ జనరల్ బ్రార్ తన సహచరులతో సంప్రతించుట.

సంస్థానమంతటా రజాకార్లకై వేట

సీతాపేటపై మనసేనల ముట్టడి

సికిందరాబాదు, సెప్టెంబర్ 23: సంస్థానంలోని వివిధ జిల్లా కేంద్రములలో ఉన్న రజాకార్లను అరెస్టు చేయుటకు మిలిటరీ అధికారులు సైనిక దళములను పంపుచున్నారు. నేడు హైదరాబాదుకు 50 మైళ్లు ఆగ్నేయంగా ఉన్న సీతాపేటకు ఒక పాయుధదళం టాంకుల సహాయంతో వెళ్లి, దానిని చుట్టుముట్టినది.

గ్రామంలోని ప్రజలు తమ తమ ఆయుధములను విసర్జించ కలసినదిగా ఈ సాయుధ దళాధిపతి ఆజ్ఞాపించెను. రజాకార్లు, ఇంకా ఇతర రాడీ ముఠాలు గ్రామము నిదివరకే ఖాళీచేసి వెళ్ళిపోయారు.

వందలకొలదీ రైఫిళ్ళు, బల్లెములు, కటార్లు, ఇతర ఆయుధములు మనసేనల వశమైనవి.

మన సేనల ఆదర్శప్రవర్తన

సికందరాబాదు, సెప్టెంబర్ 23: సికందరాబాదు పైకి నడచిన భారత సేనలు శాంతిశాంతుల ప్రజలను ఏవిధంగా గౌరవించినవో ఒక ఉదాహరణను భారత సైన్య పరిశీలకు లాకరు వ్రాయుచున్నారు.

"సెప్టెంబరు 15న హైదరాబాదు ముస్లిం నేమనింగు ఉద్యోగి ఒకడు హోమ్నాబాదు కద్ద నున్న తన స్వగ్రామం కరీమాబాదుకు వెళ్లెను. ఇంతలో భారత సేనలు సంస్థానమును ప్రవేశించిన వార్త అతడు విన్నాడు. వెంటనే అతడు తొందరగా, భార్యాబిడ్డలతో రాజధానికి చేరుకోవలెనని ప్రయత్నించెను. కాని అతనినిగూండాలు అడ్డగించిరి. అదృష్టవశాత్తు అప్పటికే కరీమాబాదు పరిసరాలకు చేరిన భారత సేనలు గూండాలను పారద్రోలి, ముస్లిం ఉద్యోగిని రక్షించుటే గాక, అతనిని సురక్షితంగా హోమ్నాబాదుకు చేర్చి అక్కడనుండి హైదరాబాదుకు పంపించెను. భారత సేనల కారుణ్యమును చవిజూచిన ముస్లిం ఇతడొక్కడే కాదు. ఇంకా ఎందరో ఉన్నారు."

జహీరాబాదువద్ద రైలుపై రజాకార్ల దాడి

లూనా, సెప్టెంబరు 23: 'సాధారణ దుస్తులలోనున్న రజాకార్ల ముఠా ఒకటి నిన్న జహీరాబాద్‌వద్ద ఒకరైలుపై దాడి గావించెను. కాని వారు నష్టము కలుగజేయగలుగుటకుపూర్వమే మన సైనికులు ఆ ప్రదేశమునకు ఇల్లి వారిని లాంగదీసిరి. వారిలో 80 మంది నష్టమైరి' అని దక్షిణ కమాండువారు నేటి సాయంకాలము ప్రకటించిరి. 'హైదరాబాదునందలి అన్ని జిల్లాలలోను రజాకార్లను పట్టివేయుపని సాగుచున్నది. హైదరాబాదు పశ్చిమమున నున్న బికారాబాదు పట్టణములో సివిలియన్లు ధరించు దుస్తులలోనున్న చాలా మంది రజాకార్లు, సంస్థాన సైనికులు అరెస్టుకాబడిరి. ఇప్పుడు పట్టణము శత్రు నిర్ముక్తమైనది. సికిందరాబాదులోను, పరిసర ప్రాంతములలోను అనేక రకముల ఆయుధములు విస్తారముగా అధికారుల వశము గావింపబడినవి గుల్బర్గాజిల్లా శత్రు నిశ్శేషము గావింపబడుచున్నది. పోలాపూరు రాయ్‌చూర్లమధ్య జి. ఐ. పి. రైల్వే పర్యవేక్షణ త్వరలో ప్రారంభింపబడునని అనుకొనుచున్నారు. (ఆ. ప్రె.)

ప్రవాహరూపమున ఆయుధముల అప్పగింత

హైదరాబాదు, సెప్టెంబరు 23: సెప్టెంబరు 26 తేదీలోపుగా ఆయుధములు వన్నిటిని ఒప్పజెప్పవలెనని ఆజ్ఞాపింపబడియుండెను. ఈ తేదీదగ్గరకు వచ్చుచున్నకొలది భారత మిలిటరీ గవర్నరు నిర్దేశించిన ప్రదేశములకు ఆయుధములు ప్రవాహరూపమున వచ్చుచున్నవి అని అసోసియేటెడ్ ప్రెస్ ప్రత్యేకవిలేఖరి తెలుపుచున్నాడు.

నేడు అనేకరకముల ఆయుధములు అధికారులవశము గావింపబడెను. వానిలో కొన్ని అత్యంత నవీనమైనవి. కొన్ని బహుపురాతనమైనవి. బహు పురాతనమైన రెండు ఆయుధములు తెచ్చినవారికి నేడు తిరిగి యిచ్చివేయబడినవి. ఆడవాళ్ళు ఈపయోగించే మెరుపురాళ్ళు పొదిగిన చిన్న రివాల్వరువస్తే అదికూడ తిరిగి ఇచ్చివేయబడెను.

రజాకార్ల ప్రతిఘటన

తమ్ము నిరాయుధులను గావించు ప్రయత్నమున రజాకార్లు ప్రతిఘటించుచున్న వార్తలు కొన్ని జిల్లాలనుండి వచ్చుచున్నవి. పట్టుబడిన మర్గసు రజాకార్లు నిజాం పోలీసుల కస్టడీలోనుండి పారిపోవడంతో తిప్పించుకొని పోవ ప్రయత్నించిరను వార్త యిక్కడికి 20 మైళ్ళ దూరమున నున్న మంథాబాదునుండి వచ్చినది. వారి పక్క చుట్టలోనైన తుపాకులుండుట జూచి పోలీసులు చకితులైరి. సికిందరాబాదు 5 మైళ్లలోనున్న ఒక స్టేషనులో 6 గురు పఠాన్ ఇన్టెలిజెన్సులర్ సైనికులు నగరములోనికి త్వరించుకొని పోవ ప్రయత్నింపగా భారతి సైనికులు హెచ్చరికగా గాలిలోనికి తుపాకులుకాల్చి, వారిని తరిమి పట్టుకొనిరి. బీర్, నాందేడ్, పర్భాని, గుల్బర్గా, రాయచూరు జిల్లాలలో రజాకార్లు చురుకుగా పనిచేయుచున్నారని తెలియుచున్నది. దూరపు జిల్లాలలో శాంతిసెలకొల్పుటకు గాను భారత సైనికులు సాయుధశకటములతో సహా వెళ్లియున్నారు. వారు అచ్చట 2 రోజులు పర్యటించెదరు.

ఇది యిట్లుండ, సంఘమునకు పేరు పురువులు, ఉపద్రవకారులనగు వారు సికిందరాబాదులోనికి, హైదరాబాదులోనికి ప్రవేశింపకుండా చేయుటకు రోడ్లమీదను రైల్వేల మీదను వివిధ స్థలములలో పరిశీలనకై కొన్ని స్థావరములేర్పరుపబడినవి. ఈపరిశీలనలో హైదరాబాదు సైనికులు బాగా సహాయము చేయుచున్నారు. ఎందులనగనా యిటీవల రజాకార్లకు హైదరాబాదు సైనికులకు సంబంధములు చాలా తెగిపోయెను. ఉభయకుల తెగతెంపులను స్థితిగూడ వచ్చెను.

బొంబాయికి మున్షీ రాక

బొంబాయి, సెప్టెంబరు 23: హైదరాబాదులో భారతఏజంటు జనరలు శ్రీ కె. ఎమ్. మున్షిగారు నేటి మధ్యాహ్నము 1-50 కు ప్రత్యేక విమానములో బొంబాయి వచ్చిరి. ఆయనభార్య శ్రీమతి లీలావతి మున్షీ, ఆయన వైద్యుడు డా॥ ఎన్. బి. పటేలుగారలు ఆయనతో వచ్చిరి. బొంబాయి మేయరు, బి. పి. సి. అధ్యక్షుడు, కార్యదర్శి, మహారాష్ట్ర ప్రజాపరిషత్తుగల ప్రతినిధులిద్దరు, కథియావార్ ప్రజామండలి ప్రతినిధులిద్దరు మున్షీగారికి విమానాశ్రయములో స్వాగతమొసంగిరి. మున్షీగారు ఉల్లాసముగా నున్నట్లు కనిపించిరి. పుష్పమాలలు సమర్పించిన అనేకులకు ఆయన నమస్కారములు గావించెను. తరువాత ఆయనను ఒక అంబులెన్సుకారులో ఆయన యింటికి తీసికొనిపోయిరి.

ప్రయాణము సుఖముగా నుండెనని, గతరాత్రి తన భర్తకు 103 డిగ్రీలు జ్వరము వచ్చెనని, నేటి ఉదయము సికిందరాబాదులో బయలుదేరునున్న ఇసమయమున జ్వరము 100, 5 డిగ్రీలుగా నుండెనని తన భర్త పాకిస్థాన్‌తో బాధపడుచుండెనని వైద్యుడు చెప్పెనని శ్రీమతి లీలావతిమున్షీ చెప్పెను.

మున్షీగారి ఆరోగ్యము విషయమై విచారణగావించు తంతివార్త యొకటి గవర్నర్ జనరల్ శ్రీ రాజగోపాలాచారిగారి నుండి వచ్చినది. అ. ప్రె.

త్వరలో మున్షీ ఢిల్లీకి ప్రయాణం

సికిందరాబాదు, సెప్టెంబరు 23: బొంబాయినుండి శ్రీ కె. ఎం. మున్షీ, తన ఆరోగ్యం కుదుటపడగానే న్యూఢిల్లీకి వెళ్లవలెనని అభిప్రాయపడుచున్నారు.

సికిందరాబాద్, సెప్టెం 23: శ్రీ కె. ఎమ్. మున్షీగారు నేటి ఉదయము శ్రీమతి లీలావతి మున్షీతో పాటు ప్రత్యేక విమానంలో హాకింపేట విమానాశ్రయము నుండి బొంబాయికి బయలుదేరివెళ్లిరి. అయ్యిలెన్సుకారులో వారిని విమానాశ్రయమునకు తీసికొనివచ్చిరి. నేడు మున్షీగారి జ్వరము 102 డిగ్రీలున్నది. హైదరాబాద్, సికిందరాబాద్ పుర ప్రముఖులును, ఏజంటు జనరల్ కార్యాలయ సిబ్బంది యు విమానాశ్రయమునకు వచ్చి మున్షీగారిని వీడ్కొల్పిరి. గత రాత్రి విమానములో యిచ్చటికి వచ్చిన హైదరాబాద్ కాంగ్రెసుకార్యాచరణ సంఘ సభ్యుడు డా॥ జి. ఎస్. మాల్కోటుగారు గూడ ఈ విమానములోనే వెళ్లిరి. వారు బొంబాయి మీదుగా ఢిల్లీ వెళ్ళి అచ్చట జరుగనున్న కార్యాచరణ సంఘసభలో పాల్గొనెదరు.

పత్రికాపఠనకై సంస్థానప్రజల తహతహ

హైదరాబాదు, సికందరాబాదులు, తక్కిన సంస్థాన పట్టణములనలెనే వార్తాపత్రికలకు మొగం వాచి ఉన్నవి. విమానాలు, రైళ్లు, బస్సులు అన్నీ నిలిచిపోయినందున, సంస్థానములోనికి పత్రికలు రాచ్చుటలేదు. ఒక్కటేడిమో మాత్రమే చాలా మందికి వార్తాదానం చేస్తున్నది. ప్రత్యేక విమానాలలో వచ్చే వ్యక్తులు కొనివచ్చిన పత్రికలుమాత్రమే ప్రజలకు ముద్రితవార్తలను మచ్చు చూపిస్తున్నవి. ఆఖరుకు 18 వ తేదీ పత్రికలుకూడా అదుర్దాగా చేతులు మారుతున్నవి.

అత్యావసరం, అతి స్వల్పమూ అయిన తంతివార్తలనుమాత్రమే ప్రజలకు అధికారులు అనుమతిస్తున్నారు. అత్యావశ్యకమైన ఫోను పిలుపులుకూడా నేటినుండీ అనుమతింపబడినవి.

హైద్రాబాద్ సివిల్ పరిపాలనఏర్పాట్లు

ప్రస్తుతపరిపాలనలో సాధ్యమైనంత తక్కువ మార్పులు

సికింద్రాబాదు, సెప్టెంబరు 23: హైదరాబాదు నందలి సివిల్ పరిపాలనకును, మిలిటరి ప్రభుత్వమునకును అత్యంత సన్నిహిత భావముండును. రెండూకలిసి పని చేయును. ప్రస్తుత ప్రభుత్వ యంత్రములో మార్పులు సాధ్యమైనంత తక్కువగా నుండునని తెలియుచున్నది. పరిపాలన తగినంత సౌష్టవముగా నుండుటకుగాను ప్రస్తుత ప్రభుత్వ యంత్రమును, ఇప్పుడు దానిలో పనిచేయుచున్నవారిని ఉపయోగించుకొనెదరు. ప్రస్తుత సంస్థాన శాసనములను మార్పు ఉద్దేశ్యముగాని, భారత యూనియను శాసనములను ప్రవేశపెట్టు ఉద్దేశ్యముగానిలేదు. ఏ పరిస్థితిలైనను రెండు రోజున స్థానికశాసనములు అసమర్థమైయున్నప్పుడే భారతయూనియను శాసనములను ప్రవేశపెట్టెదరు. సంస్థాన పరిపాలనము యిదివరకువలె ఉద్దేశ్యభావములోనే జరుగుచుండును. శుక్రవారము సెలవుదినముగా నుండును. ఆదివారమునాడు కార్యాలయములు మున్నగునవి మామూలుగా పని చేయుచుండును. సంస్థాన ప్రజలు తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకొనుటకుగాను సంస్థానము నందంతట జనరలు ఎలెక్షను జరుపుటకు యేర్పాట్లు చేసినగాని సివిల్ పరిపాలనమును కొనసాగించువారి పని పూర్తిగాదని తలపబడుచున్నది. ఈ పనికి ఆరుమాసములు పట్టునని విశ్వసింపబడుచున్నది. (ఆ. ప్రె.)

భారత విమాన దళ అద్భుత సహకారం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23: హైదరాబాదు పై జరిగిన పోలీసు చర్యలలో భారత విమానదళం అతి ప్రధాన పాత్ర వహించినదని తెలియుచున్నది. విమాన దళమునకు, కాల్బలాలకు మధ్య జరిగిన చక్కని సహకారం వలన విజయం మరింత తొందరగా సాధింపబడినది.

రోజులుగా జరిగిన హైదరాబాదు నాటకంలో, విమానములు ముందుగా వెళ్లి రజాకార్లు, ఇతరులు ఎక్కడెక్కడ కేంద్రీకరించి ఉన్నారో అనుపాను లన్నీ తెలిసికొని, సమాచారమును కాల్బలములకు అందించినవి అంతేగాక హైదరాబాదు విమానాశ్రయములను కొద్దిగా బాంబు చేసి అవి పనికి రాకుండా చేసినవి. ఈ పనులన్నిటినీ ఇంత ప్రశంసార్హంగా, శీఘ్రంగా నిర్వహించినందుకే సర్దార్ పటేల్, వెంటనే వారికి అభినందనలను పంపించెను.

సంస్థాన ఆకాశం నిండ రాత్రిం బగళ్లు గస్తీతిరుగుతూ, నిద్రీ కాటాక్లైవ్యా దాటిపోకుండా వేయికళ్లతో జాగ్రత్త తీసుకొంటూ మన విమానాలు రుస్సాధ్యమైన కార్యభారమును సాధించినవి.

ఈ విమాన దళములకు ఆధిపత్యం వహించినది విమానసైన్ మార్షల్ యస్. ముఖర్జీ.

అలంపూర్ తాలూకానుండి సంస్థానోద్యోగుల పరారీ

కర్నూలు, సెప్టెంబరు 23: నిజాం సంస్థానంలోని అలంపూర్ తాలూకా సివిల్ పరిపాలనను ఈ వారంలో చేకొన్న మన ఉద్యోగబృందము అచ్చటి స్థితిగతులు పరిశీలించినమీదట, రాయచూర్ జిల్లాకు నియమింపబడిన ప్రత్యేక కలెక్టరుకు ఒక నివేదిక పంపినట్లు తెలిసినది. అందు వారు, సంస్థానమునకు చెందిన శిస్తారులనాయకు క్రింది ఉద్యోగులందరు పరారైనారనీ, ప్రభుత్వ కచేరీలన్నీ దోపిడీ చేయబడినవనీ, కాయిరీ శాఖలనుండి రూ. 900/-లు ఎత్తుకు పోబడినవనీ తెలిపిరి. సంస్థానకాంగ్రెస్ ప్రచారకులు పరిపాలనను తాము నిర్వహించవలెనని ప్రజలకు చెప్పి, దోపిడీలలో పాల్గొనిరని, పరిస్థితులు ఇప్పుడు మామూలు స్థితికి వచ్చుచున్నవని కూడ వారు ఆ నివేదికలో తెలిపిరి.

అలంపూరు రౌనులో లోగడ అరెస్టు చేయబడిన 45 మంది రజాకార్లను తిరిగి అచ్చటికి తీసికొనిపోయిరి. అచ్చటి ప్రత్యేక శాస్త్రిగారు, వారిలో 15 మందిని వదలిపెట్టిరి. మిగతా 30 మందిని రాయచూరు పంపుచున్నారు.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23: సికింద్రాబాదుకు ప్రజల అర్జంటు ట్రంకు టెలిఫోను పిలుపులు స్వీకరింపబడుననిభారతప్రభుత్వ తంతి తపాలాశాఖ ఈ ఉదయం ప్రకటన చేసినది.

సంస్థాన కాంగ్రెస్ ప్రచారకుల అరెస్టు

కర్నూలు, సెప్టెంబరు 23: ఇచ్చటికి 12 మైళ్ల దూరమున హైదరాబాదుప్రాంతమునగల లంగనవాయి గ్రామంలో దోపిడీ జరిపిరన్న నేరమునకుగాను వెంకటరావు, నరసింహయ్య అను సంస్థాన కాంగ్రెస్ ప్రచారకులను, కర్నూలుజిల్లాకు చెందిన 19 మంది హిందువులను నాలుగురోజుల క్రితము అరెస్టుచేయబడి, గతరాత్రి ఇచ్చటికి తీసుకురాబడిరి. వీరి రాయచూరు తీసికొని పోవెదరు.

పాకిస్థాన్ గవర్నర్ జనరల్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23: తమ గవర్నరు జనరలుగా ఉండవలసినదని పాకిస్థాన్ ప్రభుత్వము భోపాలు నవాబును ఆహ్వానించవచ్చునని పాకిస్థాను నుండి వచ్చుచున్న సమాచారములు తెలుపుచున్నవి. తన సమ్మతిని గడ్డకెక్కించి, భోపాలు నవాబు రాజ్యపరిత్యాగంచేసి పాకిస్థానులో నివాస మేర్పరుచుకొనవచ్చునని కొంతకాలంగా ఇక్కడ బహిరంగంగా చాలామంది అనుకొంటున్నారు.

3R
సిరా
ఫౌంటెన్‌పెన్ బాటిల్ బిళ్ల రబ్బరు స్టాంపు & పౌడరు.

Wanted Agents Write in English
PEN MAN INK CO.,
68, Harrison Road, CALCUTTA.

తిలక్ మిస్కి ఇంగువ
గడియారం బ్రాండ్
కర్పూరం
మెంతాల్
హామపువ్వు
పచ్చకర్పూరం

సలీసు ధరలకు హోల్‌సేల్‌గాను చిల్లరగాను సప్లయిచేయబడును.

గోపాల్‌జీ చాంప్‌షి అండ్ కంపెనీ,
80, గోవిందప్పనాయక్ వీధి, జి.టి.మదరాసు.
పోస్టుబాక్సు నెం. 1782.

వసంతకుసుమాకరం

మధుమేహము, రాచకురుపులు, జీర్ణసుఖవ్యాధులకు అమృతము.

విదేశములయందు మా ఔషధము వాడబడి ప్రఖ్యాతి గాంచినది. 1 తు॥ రు 25/-

పూర్ణచంద్రోదయము

క్షయ, శుక్లనష్టము, మేహ ఉదుకులకు, బంగారము కలసియున్నది. 1 తు॥ రు 20/-

శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,
ఏలూరు.





చిరకాలం మన్నేటట్లు తయారు చేయబడినది ఫిలిప్సు సైకిలే. అది మోటరోడ్లమీద సంభవించే గట్టి ఒడుదుడుకులకు ఆగి, సంవత్సరాలకొలది క్రమముగా పనిచేస్తుంది. 80 పిండ్లకుమించిన సైకిళ్లనిర్మాణ అనుభవముగల అనుభవించినపరికరములుగల ఫ్యాక్టరీలో ఫిలిప్సు సైకిళ్లు సంకల్పించబడి, తయారు చేయబడుతున్నాయి. సంవత్సరాలకొలది శ్రమలేని సైకిలు ప్రయాణాన్ని అనుభవించాలని మీరు కోరుతున్నట్లయితే, ఫిలిప్సు సైకిలే కావలెనని నిమ్మర్హగా అడగండి.

ఫిలిప్సు

అందముగా కనుపడే సైకిలు—చిరకాలం మన్నేటట్లునిర్మింపబడినది.

J. A. PHILLIPS & CO. LTD., BIRMINGHAM, ENGLAND

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, N7, Thambu Chetty St, G.T Madras.